



నవతెలంగాణ



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

మంగళవారం 14 మార్చి 2023

వరంగల్ జిల్లా కలెక్టర్‌గా ప్రావీణ్యరెడ్డి



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి ని బదిలీ చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి స్థానంలో వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రావీణ్యరెడ్డిని వరంగల్ జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ బి.గోపిని ప్రస్తుతం జీడీఏలో రిపోర్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంత కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్‌గా ప్రావీణ్య రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. అదనపు కలెక్టర్లు శ్రీవత్సవ, అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేందర్‌జీలు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్యరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ లతో కలిసి ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లు, సంభందిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూం నెంబర్ 040-24601010 ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థుల కోసం టెలి మానస్ నెంబర్ 14416 ద్వారా ఉచిత కౌన్సిలింగ్ సదుపాయం ఏర్పాటు చేశారన్నారు.విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యం, ఇతర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్ వార్షిక పరీక్షలను కట్టుదిటమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ లు నిరంతరం పర్యవేక్షిస్తూ పరీక్షలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థులకు వివిధ రకాల సేవలు అందించేందుకు టి ఎస్ బి ఐ ఇ ఎమ్ సర్వీసెస్ మొబైల్ యాప్ వినియోగించుకోవాలని పరీక్షా కేంద్రం వివరాలు ఆ యాప్ లో ఉంటాయని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు గాను49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, తగిన ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోడం జరిగిందని అన్నారు.జిల్లాలో35142మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 18630మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో16512 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని అన్నారు.సందేహాల నివత్తి కోసం జిల్లాలో9502743435, 9966440775 నంబర్ల తో కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని, పరీక్ష నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేవని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ఏర్పాట్లను సమీక్షిస్తూ ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహణపై ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా హాలులో విద్యార్థిని, విద్యార్థులను విడివిడిగా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని, ఇందుకు గాను ఇంటర్ అధికారులు సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని, ఆరోగ్య సంబంధమైన సమస్యలు విద్యార్థులకు తలెత్తకుండా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, త్రాగునీటి వసతి, పరిశుభ్రత నిర్వహణ గురించి మున్సిపల్ కమిషనర్లు, డి.పి.ఓ. చర్యలు తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్లను కళాశాలల ద్వారా డౌన్లోడ్ చేసుకొని తీసుకోవాలని, అలాగే ఆన్ లైన్ ద్వారా వెబ్ సైట్ లో విద్యార్థులు డౌన్లోడ్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పొందుపరచడం జరుగుతుందని, హాల్ టికెట్ డౌన్లోడ్ లో సమస్య ఉంటే జిల్లా యంత్రాంగానికి సంప్రదించాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి గోపాల్,డి ఎమ్ హెచ్ వో సాంబశివరావు, డిపివో జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకొని ఆదర్శనీయంగా జీవించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని కొండూరు గ్రామంలో శ్రీ సిద్దేశ్వరస్వామి ధ్వజస్తంభం, కట్టమైసమ్మ, పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టపన మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగగా మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఏకతాటిపై నిలిచి భక్తి శ్రద్ధలతో గ్రామ ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఆధ్యాత్మిక భావాన్ని పెంచుకొని చింత లేని జీవితాన్ని కొనసాగించాలని కోరారు. ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి, జడ్పీటీసీ రంగు కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర, ఉప సర్పంచ్ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు వీరమనేని సత్యనారాయణ రావు, కరిమెళ్ళ సోమేశ్వర్ రావు, పులి సోమయ్య, వల్లపు వెంకన్న, నేరెళ్లి రాములు, ఆవుల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం కలిగించేందుకే జనచైతన్య యాత్ర

- సీపీఐఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య
- వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ పిలుపు





నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెడుతు రాజకీయ లబ్ది పొందు తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే తెలంగాణ రాష్ట్రంలో జన చైతన్య యాత్రలు సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షతన సోమవారం ఎస్ రెడ్డి నగర్ లోని రఘునాథ్ భవన్ లో ఈనెల 17న ప్రారంభమయ్యే జనచైతన్యయాత్ర కర పత్రాలను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17 నుండి 29 వరకు సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర జరుగుతున్నదని అన్నారు. ప్రారంభ యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద నగరమైన పోరాటాల గడ్డ ఓరుగల్లు గడ్డమీద ప్రారంభసభను ఆజాంజాహి మిల్ గ్రౌండ్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డిలు ముఖ్యఅతిథిలుగా విచ్చేసి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై సభ ద్వారా దేశ ప్రజలకు సవివరంగా తెలియజేస్తారని అన్నారు.

మోడీ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడిచిపోతుందని ఈ తొమ్మిది సంవత్స రాలకాలంలో పేదలు అత్యంత దయానియా పరిస్థితికి చేరుకున్నారని. అదే గుజరాత్‌లోని మోడీకి దగ్గరగా ఉండి కార్పొరేట్ అనుకూల నిర్ణయాలతో లక్షల కోట్లకు అధిపతులుగా అంబానీ, ఆదానీలు సమకూర్చుకున్నారని ఆరోపించారు. కొంతమంది చేతుల్లోనే సంపద ఉండిపోయిందని ప్రభుత్వం తీసుకున్న చమురు, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో దేశంలో బీదలు మరింత బీదలుగా మారారన్నారు. పేదలను దోచుకున్న కార్పొరేట్ శక్తులు ఒక శాతంగా ఉన్న బడాకార్పొరేట్ల వద్ద 40శాతం సంపద పోగు పడిందన్నారు. ప్రపంచ మానవ అభివృద్ధి ఆకలి సూచికలో మన దేశం 141వ స్థానంలోకి దిగజారిపోయిందని విద్యలో 30వ స్థానంలో ఉందనీ లక్షల కోట్ల నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఇస్తానని ఎన్నికల ముందు చెప్పి మోసం చేసి, గద్దెనెక్కాక తినే తిండి మీద, కట్టుకునే బట్టల మీద, మనం రోజు వాడుకునే ప్రతీ వస్తువు మీద ఒకే దేశం ఒకే పన్ను పేరుతో జీఎస్టి విధించి పేదల నడ్డి విరచరాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గద్దెనెక్కాక ఉద్యోగాలు పీకేస్తున్నారనీ, పట్టణ ప్రాంతంలో 8.3శాతం, గ్రామీణ ప్రాంతంలో 30శాతం నిరుద్యోగం పెరిగిందని, ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటాయించాలని రోజుకూలే రూ.600లు ఉండాలని ప్రజలు కోరుతుండగా అందుకు విరుద్ధంగా ఉపాధిహామీ పథకం ఎత్తి ఎత్తేస్తుంద దుర్మార్గమైన కార్మికచట్టాలను తీసుకొచ్చి అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ చట్టం అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తుంది మోడీ విధానాల వల్ల ఏటా 12600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు కనీసం మద్దతు ధరల చట్టం చేయాలని ఏకకాలంలో రుణమాఫీ చేయాలని 2006 అటవీ హక్కుల చట్టంప్రకారం హక్కుపత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది అంతేకాక ఒకే భాష పేరుతో హిందీ సంస్కృతి రుద్దుతున్నారని విద్యలో జ్యోతిష్యాన్ని సంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా మార్చి ఒకేమతం అంటూ హిందూ ఏదైనా మతాలపై దాడులు సాగిస్తున్నారు దళిత గిరిజన మహిళ మైనార్టీ బీసీలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆయన అన్నారు రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేస్తున్నారని చివరికి న్యాయవ్యవస్థను కూడా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు.

ఎందరో వీరులు తమ ప్రాణాలను అర్పించి సాధించిన స్వతంత్ర భారతం నేడు మతోన్మాదుల కూరలలో చిక్కి విలవిలాడుతుందని భారత రాజ్యాంగ లౌకిక విలువలకు తూట్లు పొడిచి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు పూనుకుంటుందని మతసామరాస్యాన్ని కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య నిరంతరం చీలికలు తీసుకువచ్చేందుకు ముస్లింలు క్రైస్తవులకు వ్యతిరేకంగా సెంటిమెంటును రెచ్చగొట్టి ఎన్నికల లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. ప్రజల హక్కులకు హరించేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని బీజేపీ ప్రభుత్వ పాలనపై విమర్శలు చేసిన మీడియాపై ప్రజాస్వామ్య వాదులపై తీవ్రమైన దాడులు తెగబడుతుందని సోషల్ మీడియాలో తమ భావజాలం వ్యక్తం చేసిన వారిపై కూడా అక్రమకేసులు బనాయించి జైల్లో పెడుతున్నారని ఇట్లాంటి పరిస్థితి భారతదేశంలో ఏర్పడడం సిగ్గుచేటని అన్నారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లు నీరుగారించేందుకే ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీ బీసీలు కోల్పోతున్నారు బీసీ జనగణన చేయమంటే కుంటిసాకుతో తప్పించుకుంటుందనీ అన్నారు. విద్యావైద్యం రంగాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడంద్వారా సామాజిక తరగతులకు అందని ద్రాక్షగానే మిగిలిపోతుందనీ అన్నారు. మహిళలకు చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు అంశాలను మూలన పడేసింది బేటిపడావో బేటిబచావో అని ఒక వైపు చెపుతూనే మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని సిగ్గుగా వదిలిపెట్టి పైగావారికి సన్మానాలు చేసిందనీ వాపో యారు. చట్టబద్ధంగా రావాల్సిన హక్కుల కోసం ఐక్యంగా పోరాడుతూసామాజిక తరగతులపై కేంద్ర ప్రభుత్వం దాడిని ఎండగట్టేందుకు ఈనెల17న జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు వెలదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, భూక్య సమ్మయ్య, నలగంటి రత్నమాల, సింగారం బాబు, ఈసంపల్లి బాబు, కొరవైన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ముందల సాయిలు, అక్కనపల్లి యాదగిరి, మాలోత్ సాగర్, ఆరూరి కుమార్, ఎండి బషీర్, హనుమకొండ శ్రీధర్, యారప్రశాంత్, వల్లందాసు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ



- నిరంతరం రేషన్ కార్డుల రద్దు ప్రక్రియ
- ఎడిట్ ఆప్షన్ తొలగించిన ప్రభుత్వం
- కొత్తకార్డుల కోసం 30 లక్షల మందిఎదురుచూపు
- ఆందోళన బాటలో రేషన్ డీలర్లు

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) అంతా అస్తవ్యస్తంగా తయారయింది దారిద్రరేఖకు దిగున ఉన్న పేదవారికి పోషకాహారం అందించి ఆహార భద్రత చట్టం ద్వారా పేదరికం తొలగించడమే ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రధాన లక్ష్యం.. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత చట్టాన్ని తుంగలో తొక్కుతున్నాయి రోజురోజుకీ పేదవారికి నిత్యావసరమైన ఆహారాన్ని కూడాదూరం చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 92లక్షల పైగా రేషన్ కార్డులు ఉన్నాయి 2.85 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. అలాగే హనుమకొండ జిల్లాలో లక్షకు పైగా రేషన్ కార్డులు ఉన్నాయి. వీరికి నెలకు 6కిలోల బియ్యం మాత్రమే ఇస్తున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో మొదట్లో బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసర సరుకులు ఇచ్చేవారు కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికీ బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు ఇస్తున్నారు. కేరళలో ఇప్పటికీ14 రకాల నిత్యావసర వస్తువులు ఇస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కూడా మొదట బియ్యంతో పాటు గోధుమలు, చక్కెర ,కందిపప్పు, నూనెలతోపాటు 12 రకాల నిత్యవసర వస్తువులు ఇచ్చేవారు కానీ మెల్లమెల్లగా నిత్యవసరులన్నీ రద్దుచేసి కేవలం కేంద్రం పంపిస్తున్న నాసిరకం బియ్యం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఆ బియ్యం నాసిరకంగా ఉండడంతో 90 శాతం మంది ప్రజలు బ్లాక్‌మార్కెట్లో అమ్ముకుంటున్నారు. కానీ ఆ బియ్యం కూడా ఇవ్వకుండా గత కొంతకాలంగా అప్రకటిత రేషన్ కార్డుల రద్దు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుంది.

ప్రభుత్వం ఇప్పటికీ 1,35,000 కార్డులను వివిధ కారణాలతో నోటీసులు లేకుండా తొలగించారు. వీటిలో కొత్తగా పెళ్లయిన అమ్మాయిల పేర్లతోపాటు వరుసగా మూడు నెలలు రేషన్ తీసుకోని కార్డులు కూడా తొలగిస్తున్నారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు స్పందించి ఎలాంటి నోటీసులు లేకుండా ఎలా రద్దు చేస్తారని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మళ్లీ పునరుద్ధరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది అయినా ఇవేమీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కొత్త కార్డులు మంజూరు చేయక పోవడంతో గత మూడు సంవత్సరాలుగా కొత్తగా పెళ్లైన జంటలు, ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలు దాదాపు 30 లక్షల పైగా కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు అలాగే ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలను రేషన్ కార్డులలో నమోదు చేయాలని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది వీటిని కూడా ప్రభుత్వం తుంగలో తొక్కుతుంది. కనీసం అక్షర దోషాలను కూడా సరిదిద్దుకోవడానికి ఎడిట్ ఆప్షన్ లేకుండా చేశారు.

ఆరోగ్యశ్రీకి నోచుకోని పేద కుటుంబాలు

రాష్ట్రంలో పేదవారికి వైద్యం అందించడానికి ఉపయోగపడే ఆరోగ్యశ్రీ పథకానికి కూడా ప్రభుత్వం రేషన్ కార్డులే ప్రామాణికం చేసింది కాని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం వల్ల చాలామంది పేద కుటుంబాలు ఆరోగ్యశ్రీకి దూరమవుతున్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారం లోకి వచ్చిన తర్వాత రేషన్ బియ్యం బదులుగా నగదు బదిలీ చేయాలని ప్రయత్నాలు చేసింది కానీ ప్రతిపక్షాల ఒత్తిడితో వెనక్కితగ్గింది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరిచి చిత్తశుద్ధితో ఆహార భద్రత చట్టం అను సరించి దరఖాస్తు చేసుకున్న దాదాపు 30లక్షల మందికి పైగా పేద కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసి అక్షర దోషాలకు ఎడి ట్ ఆప్షన్ ఇవ్వాలని నాసిరికం బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యంతోపాటు పప్పులు,నూనెలు, చింతపండు తదితర నిత్యా వసరవస్తువులు ఇవ్వాలని నిరుపేదలు కోరుకుంటున్నారు.

త్రిశంకు స్వర్గంలో రేషన్ డీలర్లు

తెలంగాణ రాష్ట్రంలో 17200 పైగా రేషన్ షాపుల్లో 17200 మంది రేషన్ డీలర్లు. హనుమకొండ జిల్లాలో 416 మంది రేషన్ షాపుల్లో 416 మంది రేషన్ డీలర్లు పనిచేస్తున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు మూలాధారం రేషన్ డీలర్లే కానీ వారి సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక అంగన్వాడి టీచర్లు ,ఆశా వర్కర్లు, హోంగార్డులకు సైతం వేలకు వేలు వేతనాలు పెంచారు .కానీ ప్రజా పంపిణీ వ్యవస్థకు మూలాధారమైన రేషన్ డీలర్లను మాత్రం పట్టించుకోవడం లేదు. డీలర్లు కేవలం కమిషన్ మీద ఆధారపడి పనిచేస్తున్నారు. రేషన్ షాప్ ద్వారా దాదాపు 15 రోజులు ప్రజలకు బియ్యం అందిస్తున్నారు. రేషన్ డీలర్ల సమస్య లు పరిష్కరిస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి గత శాసనసభలో ప్రకటించారు కానీ ఇంతవరకు ఏ లాంటి ప్రతిపాదనకు నోచుకోలేదు. రేషన్‌డీలర్ల కూడా అనేక సంఘాలు ఏర్పాటు చేసుకున్నాయి వారందరూ సంఘటితమై ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడుతున్నారు.

కేసీఆర్ మాకు న్యాయం చేస్తాడనే నమ్మకముంది

తెలంగాణ ఉద్యమంలో రేషన్ డీలర్లు అందరం కూడా పెద్ద ఎత్తున ఉద్యమం చేశాం కానీ తెలంగాణ ఆవిర్భవించాక మాకు న్యాయం జరుగుతుందని గత ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్నాం అది తక్కువ కమిషన్ తో బ్రతకలేక వదిలి వెళ్లలేక అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చి రేషన్ షాపులు నడుపుతున్నాం ప్రతి బస్తాప్ ఒక కేజీ నుంచి మూడు కేజీల వరకు కూడా తక్కువ వచ్చిన షాపులు నడు పుతున్నాం మా ప్రధాన డిమాండ్లు: రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం 30000 చెల్లించాలి, పాత బకాయిలు 45 కోట్లు వెంటనే చెల్లించాలి. రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్ గా గుర్తించి మరిన్ని నిత్యవసర వస్తువులు అందించాలి, రేషన్ షాపుల్లో ఉన్నత విద్యావంతులను వారికి శాఖాపరమైన పదోన్న తులు కలిగించాలి, హైదరాబాద్ నగరంలో రేషన్ భవన్ నిర్మాణానికి 1000 గజాలు అన్ని జిల్లా కేంద్రాల్లో 500 స్థలం కేటాయించాలి, మూడు నాలుగు కిలోల బియ్యం తక్కువ ఉంటే 6/ఎ కేసులు వేయవద్దు, రేషన్ డీలర్ కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలి, 15 రోజుల్లో మా డిమాండ్స్ నెరవేర్చకపోతే భారీ ఎత్తున ఉద్యమానికి కార్యచరణ రూపొందిస్తామని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు హనుమకొండ జిల్లాకు చెందిన బత్తుల రమేష్ బాబు

త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ : వసంత లక్ష్మి, పౌరసరఫరాల శాఖ అధికారి, హనుమకొండ జిల్లా



కొత్త రేషన్ కార్డుల కోసం జిల్లాలో రాష్ట్రంలో చాలామంది ఎదురుచూస్తున్నది వాస్తవమే జిల్లాలో 414 రేషన్ షాపులు, 2,28,220 రేషన్ కార్డులు ఉన్నాయి. కొత్తగా 5580మంది కొత్త రేషన్‌కార్డుల కోసం అప్లై చేసుకున్నారు. రేషన్ కార్డులో అక్షర దోషాలకు కొత్త సభ్యులను చేర్చడం లాంటివి ఇంకా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇంతవరకు పాత కార్డులను మేము తొలగించలేదు. త్వరలో ప్రభుత్వం కొత్త కార్డుల కోసం నోటిఫికేషన్ జారీచేస్తుంది. అప్లైచేసుకున్న వారికి కార్డులు మంజూరుచేస్తాం.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం కషి చేస్తుందని ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు మరియు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి దాస్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వారోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని రాష్ట్ర వ్యాప్తంగా ఏ కార్యక్రమం చేపట్టిన వరంగల్ పశ్చిమ నియోకవర్గంలో వినూత్నంగా చేయడం ఆనవాయితీ అని అందులో భాగంగానే సహకార మాసోత్సవాలు ఘనంగా జరుపుకున్నామని సంఘటిత, అసంఘటిత కార్మికులను ఏకం చేశాం. కార్మికలోకానికి వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టామని ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారని ఆనందం వ్యక్తం చేశారు.అదే మాదిరిగా డిసెంబర్ 9 దీక్ష దివాస్ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు నిర్వహించుకున్నామని కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు, సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సత్కరించామని అన్నారు.అందులో భాగంగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కుడా వారం రోజుల పాటు కన్నుల పండువగా జరుపుతున్నామన్నారు.

కల్వకుంట్ల కవితకు స్థాపించిన తెలంగాణ జాగతి భారత జాగతిగా మారడం... దేశ వ్యాప్తంగా ఉన్న మహిళల కోసం కవిత కొట్లాడడం బిజెపి పార్టీకి నచ్చట్లేదు. 33శాతం రిజర్వేషన్ కోసం డిల్లీలో పోరాటం చేస్తుంటే బిజెపికి వణుకు పుడుతోందని అందుకే కల్వకుంట్ల కవితను మానసికంగా వేదించడం కోసం దర్యాప్తు సంస్థలను వేటకుక్కల మాదిరిగా ఉసిగొల్పుతున్నారు. బిజెపికి వ్యతిరేకంగా కవిత ఎక్కడ దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేస్తుందిననే భయం పట్టుకుంది. అందుకే ఈడి ముసుగులో విచారణ చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, అదనపు డిఎంహెచ్వో మదన్మోహన్ ,ఐ ఎం ఎ రాష్ట్ర అధ్యక్షులు కాళీ ప్రసాద్, ఐఎంఎ జిల్లా అధ్యక్షుడు రాకేష్ ,తాన అధ్యక్షులు ప్రవీణ్ , జిల్లా గైనకాలజిస్ట్ అధ్యక్షులు మధు చందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా



నవతెలంగాణ-జనగామ

గ్రామపచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం గ్రామపంచాయతీఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం రోడ్డుపై వంటా వార్పుతో కలెక్టరేట్ ముందు సహపంక్తి భోజనాలు చేసి వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆరు నెలలుగా వేతనాలు లేకుండా పస్తులతో పనిచేస్తున్న పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు దిగుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జీతాలు సకాలంలో ఇవ్వకపోవడంతో కామారెడ్డి జిల్లాలో గ్రామపంచాయతీ సిబ్బంది కొంగరి బాబు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆత్మహత్య చేసుకున్నాడంటే గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నాయో ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.సిబ్బంది ఆత్మహత్యలకు ప్రభు త్వమే బాధ్యత వహించాలని అన్నారు. మరణించి కొంగరి బాబు కుటుంబానికి రూ.50లక్షలు ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. మల్టీపర్పస్‌వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచా యతీ కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తిని వెంకన్న, నారోజు రామచంద్రం, సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజయేందర్,గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు మల్లాచారి, బసవ రామచంద్రు, రామ్ నారాయణ, గుర్రంలాజర్,బోసరాజు, తిప్పారపు యాకూబ్, జగన్, కుంభం రాజు, బాలనర్సయ్య, సత్యనారాయణ, రమేష్, వెంకట్‌రెడ్డి, ఐలయ్య, వెంకటరమణ, శ్యామ్, గంగరబోయిన మల్లేష్ రాజ్, సుదర్శన్ వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ : రాగుల రమేష్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఏప్రిల్ 5వ తేదీన 5 లక్షల మందితో మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రాగుల రమేష్ తెలిపారు. సోమవారము ఎలుకతుర్తి లోని మార్కెట్ సమీపంలో సిఐటియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో, భీమదేవరపల్లి ఎలుకతుర్తి కమలాపూర్ మండలాల ఉమ్మడి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రమేష్‌చారి రాజయ్యలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక పాలనను పాలిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు కారుచౌకగా అమ్మేస్తూ దేశ సంపదను లూటీ చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్లను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ కార్మికులకు కనీస వేతనం రోజుకి 173 రూపాయలు ఏ విధంగా నిర్ణయిస్తాడని, ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించాడు. కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని పెన్షన్ రూ. 10వేలు ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేసి కార్మిక హక్కులను కాపాడాలని ఈ సందర్భంగా రమేష్ కోరారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య లు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అందులో భాగంగానే, కేంద్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తున్నారని విమర్శించారు. 200రోజుల పని దినాలు రోజుకు 600 రూపాయల వేతనాన్ని ఇస్తూ ఉపాధి హామీ పథకాన్ని అర్బన్ ప్రాంతాలకు కూడా, వర్తింపజేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు కట్టించాలని ,ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో బిజెపి మతతత్వానికి వ్యతిరేకంగా, లౌకిక విలువలను కాపాడడం కోసం ప్రజలు కార్మికులు, రైతులు ఐక్యంగా ఉద్యమాలు చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ఈ సదస్సులో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్, నాయకులు అంబాల స్వరూప, అంబాల మమత, ఎల్ స్వరూప, లతోపాటు వ్యవసాయ కార్మికులు రైతులు కార్మికులు పాల్గొన్నారు.







విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని జల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎంగా బోడ సురేష్, డీఈవోగా అడ్డూరి రచన, దామయంతి, రాజేశ్వరి, చిట్టి, అఖిల, రాహుల్, హర్షిత, తేజ, హర్షిత, అర్చన, షాజహాన్,సాయి,మన్మయిలు ఉపాధ్యాయులుగా, ఇంచార్జీలుగా వారి పాత్రలు పోషించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సరళ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.

రోడ్డు నియమాలు విధిగా పాటించాలి : ఎస్సై



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రతీ వాహనదారుడు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై తోట మహేందర్ అన్నారు. మండల కేంద్రంలోని నెక్కొండ, నర్సంపేట ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు సరైనడాక్యుమెంట్లు కలిగి ఉండాలని నియమనిబంధనలు అతిక్రమిస్తే ఎవరినైనా సహించేది లేదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించి, శాంతిభద్రత విషయంలో మండల ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

గిరిజన ప్రాంతాలకు ఎర్రబస్సు మోక్షమెప్పుడో ?



నవతెలంగాణ-పర్వతగిరి

అభివద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజనతండాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసింది.. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా గిరిజనతండాలో ఇప్పటి వరకు ఆర్టీసీ సర్వీసులు ఎరుగని దుస్థితి నెలకొంది. రవాణా సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. కేసముద్రం, వరంగల్ మార్కెట్ కు వెళ్లేందుకు రైతులకు, మహిళలకు ఇబ్బంది తప్పడం లేదు. పాఠశాల, కళాశాలలకు వెళ్లేందుకు విద్యార్థులకు నడకే శరణ్యమైంది. ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా, ఎవరైనారావాలన్నా ప్రయాణీకులు అగచాట్లు పడుతున్నారు. దీంతో సోమవారం ఇస్లావత్ తండా గిరిజనులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. వరంగల్ నుంచి పర్వతగిరి, ఇస్లావత్ తండా, రెడ్లవాడ, ఇనుగుర్తి, కేసముద్రం, మహబూబాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, పాలకులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, ఇస్లావత్ అనిల్, నరేష్,. రాజేందర్, సునీత, విమల, చంద్రమ్మ, దలొసింగ్, లోక్య హస్లీ, కనకమ్మ, ఆగమ్మ, యాకమ్మ, సేవాలాల్ సేన యూత్ అధ్యక్షులు, కార్యదర్శి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొదుపుతోనే అభివృద్ధి

నవతెలంగాణ-శాయంపేట

ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన మొత్తంలో కొద్దిపాటి పొదుపు చేసుకున్నట్లయితే భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడతాయని, పొదుపుతూనే అభివృద్ధి జరుగుతుందని బాపూజీ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. మండలంలోని వసంతాపూర్ గ్రామంలోని బాపూజీ పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభ జరగగా 2022 లో జరిగిన లావాదేవీలపై నివేదిక చదివి వినిపించారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి ఉస్మాన్, ఉపాధ్యక్షులుగా మోకిడే బాబురావు, పాలకవర్గ సభ్యులుగా కన్నోజు విజయరావు, ఎన్ రెడ్డి హంసారెడ్డి, దేవనాడి మల్లాజీ, ఇటుకల పాపారావు, తిప్పారపు రామయ్య, ముక్కెర ప్రేమ్సాగర్, బెజ్జంకి లింగమూర్తి, తౌటిరాజేశ్వర్, మోకిడే అమరేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీడీఎఫ్ ప్రతినిధి సుమలత, నేరేడుపల్లి, ప్రగతి సింగారం, దేశాయిపల్లి సంఘ అధ్యక్షులు కడివండి సత్యనారాయణ, పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి, కందికొండ రవీందర్, సమితి ఘనకులు పోలోజు రమణాచారి, నూటంకి సతీష్ పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

విద్యుత్‌షాక్‌తో రైతుమృతిచెందిన సంఘటన సోమవారం మండలంలోని పిట్టకాయలబోడు తండా లో చోటు చేసుకుంది. నెక్కొండ సర్కిల్ ఇన్ స్పెక్టర్ హాతిరాం తెలిపిన వివరాలు ప్రకారం నెక్కొండ మండలం పిట్టకాలబోడు తండాకు చెందిన భూక్య జవహర్‌లాల్ (60) సోమవారం తన చేనువద్ద మొక్కజొన్న చేనుకు నీళ్లుకట్టుటకు బావి దగ్గరకు వెళ్ళాడు. ఈ క్రమంలో కరెంటు మోటార్ ఆన్‌చేసే సమయంలో మోటార్ సర్వీస్ నెంబర్ 254 దగ్గర ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి జవహర్ లాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య భూక్య విజయ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చెప్పారు.

ఏనుమాముల సీఐగా మహేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల నూతన సీఐగా ఏ.మహేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఏనుమాముల సీఐగా పనిచేస్తున్న చేరాలును వీఆర్‌కు బదిలీ చేస్తూ, వీఆర్‌లో ఉన్న మహేందర్‌ను ఏనుమాముల సీఐగా బదిలీ చేస్తూ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ రంగ నాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

మండల రైతుబంధు కోఆర్డి నేటర్ ఆకుల సురేందర్‌రావు మనుమడు ఆకుల ఆద్విక్ మొదటి పుట్టినరోజు వేడుకను సోమవారం నిర్వహించగా పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి వేడుకలో పాల్గొని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, జిల్లా నా యకులు బిల్లా సుధీర్‌రెడ్డి, పార్టీఅధ్యక్షుడు ఎండి.నయిమ్, సర్పంచ్ గారె నర్స య్య, ఎంపీటీసీలు ఐత రాంచందర్, బిల్లా రాధికసుభాష్ రెడ్డి, నాయకులు ము ద్రబోయిన సుధాకర్, రామారావు, ఎండి.అక్బర్, ఉబ్బని సింహాద్రి, మధు, డాక్టర్ కృష్ణ పాల్గొన్నారు.

జీపీ కార్మికుడి మృతిపట్ల సంతాపం



నవతెలంగాణ-నల్లబెల్లి

నాలుగు నెలలుగా జీతాలు లేక భార్య బిడ్డలను పోషించుకోలేక అప్పులపాలై కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందిగా పనిచేస్తున్న కొంగరి బాబు పంచాయతీ కార్మికుడు ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం పొందడం తెలుసుకున్న రంగాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలను ధరించి సంతాపం తెలియజేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, శనిగరం రమేష్, కారం శ్రీకాంత్, శనిగరం చిరంజీవి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : ఎంసీపీఐ (యు)



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఇచ్చిన హామీని, జీవో నెంబర్ 58 ప్రకారం నిరుపేదలందరికీ ఇంటి స్థలాల పట్టాలు వెంటనే ఇవ్వాలని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు పరికరాల భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ చలమల్ల రాజుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రకటించిన రూ.3 లక్షలు, ప్రస్తుత పరిస్థితుల్లో తాపీ మేస్త్రీల కూడా సరిపోవన్నారు. ప్రభుత్వానికి నిరుపేదలపైచిత్తశుద్ధి ఉంటే ఇంటిని నిర్మాణం చేయాలని ఆకాంక్ష ఉంటే ఇంటిబంధు ప్రకటించి, ప్రతీఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నీలరవీందర్, జిల్లా కమిటీసభ్యులు ఉస్మాన్, కూసం బుచ్చయ్య, సుమన్, నారాయణ, కుమారస్వామి, పూర్ణచందర్, మొగిలి, రాజు, ఈశ్వరమ్మ కోమల, స్వరూప పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్ డాక్టర్ గోపి



నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి కి వచ్చిన ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి అన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.అంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలపట్ల జవాబు దారీతనాన్ని కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల దశ్య గుండె పోటులు అధికంగా వస్తున్నాయని వాటిని వెంటనే నియంత్రించుటకు సిపిఆర్ చేయుటకు ట్రైనింగ్ ఇవ్వనున్నామని అది ఈ నెల 15 న ప్రజలతో ఎక్కువ సంబందం ఉన్న శాఖలు,పోలీసు, మున్సిపాలిటీ, మెడికల్, డిపార్ట్మెంట్ కి, ముందుగా ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.మొత్తం దరఖాస్తులు -60 రాగా అవి భూ సమస్యలు-23, ఆర్డీవో వరంగల్ 7,విసి కుడా -2, ఎంపీడీవో పర్వతగిరి-2, డిఆర్‌డిఓ 1, ఎంపీడీవో సంగెం-1,ఇరిగేషన్ 1, ఈడిఎస్‌సి కార్పొరేషన్ -3, ఎంజీఎం -2, పోలీస్ కమిషనర్ -1,ఎక్సైజ్ -2, డిఎంహెచ్ఓ-1, డిపిఓ-1, జిడబ్ల్యుఎంసి-1, డిసిఎస్ఓ -2,ఇతర వివిధ సమస్యలు 10 ఫిర్యాదులు వచ్చాయి. వారధి వరంగల్ జిల్లా ఫిర్యాదు నమోదు ఆప్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ఆప్ ద్వారా ప్రజల సౌకర్యార్ధం ఈ ఆప్ ను మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరు ప్లే స్టోర్ నుండి https://play.google.com/store/apps/details?id=warangal.district.app ఇన్‌స్టాల్ చేసి మన సమస్య ను ఈఆప్ ద్వారా అప్లోడ్ చేసినట్లైతే సంబందిత శాఖ అధికారులకు వెళుతున్నారు. ఈ ఆప్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవత్సవ కోట, లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డిఓ మహేందర్ జి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-వరంగల్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు జిల్లా నాయకులు హన్మ కొండ శ్రీధర్ అన్నారు. వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా హాజరై సీఐటీయూ జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, గుడెల్లి ఉప్పలయ్య, అబ్బదాసి అశోక్‌లు పాల్గొని మాట్లాడుతూ కార్మికవర్గం అంతా సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రంలో అన్ని తరగతుల ఉద్యోగులకు కొత్త పీఆర్‌సీ ప్రకారం వేతనాలుపెంచి గ్రామ పంచాయతీ ఉద్యోగులకు వేతనాలు పెంచకపోవడం చాలా దారుణమన్నారు.ఏశాఖలో లేకుండా గ్రామపంచాయ తీ ఉద్యోగ కార్మికులకు మల్టీ పర్పస్ వర్కర్ అనేపేరుతో తీవ్ర పని ఒత్తిడిపెంచి మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు. ఈ విధానం వలన నైపుణ్యం లేని పని వలన ట్రాక్టర్ నడిపే వాళ్ళు ఎలక్ట్రికల్ పని వాళ్ళు చనిపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 51జీవో సవరణ చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హెూదా కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆదివారం పండుగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు. కనీసవేతనంతో పాటు నెలకుసరైన సమయంలో వేతనం ఇవ్వక పోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని అన్నారు. జీవో 60 ను అమలు చేసి కార్మికులకు ఇన్సూరెన్స్ పథకాన్ని వెంటనే అ మలు చేయాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, ఉద్యోగ భద్రతతోపాటు పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కారోబార్,బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోసంఘం నాయకులు జిల్లా నాయకులు ప్రభాకర్, రాజేందర్, పద్మ, మౌనిక, దూడన్న, గోపి, మహాత్మా, భగవాన్‌రెడ్డి, దర్నపెల్లిరాజు, రాంచందర్, ఊశ్లేంగల మహేందర్,నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో పయనించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-నడికూడ

ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో పయనించాలని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. నడికూడ మండల కేంద్రంలో నూతనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని పెర్వాల లింగ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పాటుపడిన ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. విగ్రహావి ష్కరణ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. శివాజీ స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి తనతో పాటు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. ప్రజలే ప్రభువు లు గా ఆయన పాలన సాగిందన్నారు. శివాజీ ఎన్నో యుద్ధాలు చేసినా హింసను ప్రోత్సహించలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌రాష్ట్రాన్ని సాధించడంలో శివాజీని స్ఫూర్తిగా తీసుకున్నారని అన్నారు. రైతుల శిస్తులు మాఫీకి శివాజీ మహారాజ్ ఎంతో కషిచేశారు. అదేస్ఫూర్తితో సిఎం కేసీఆర్ నేడు రైతులకు సిస్తులు లేకుండా చేయడమే కాకుండా పంటపెట్టుబడి అందిస్తున్న ఏకైక సిఎం కేసీఆర్ అన్నారు. అహింసా మార్గంలో 14 ఏళుల కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించి అద్భుత పాలన అందిస్తున్నారని తెలిపారు. అభివద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడవాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. సందర్భంగా నాగుర్ల మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చత్రపతి శివాజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని అతను ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. అలాగే ఆరె కులస్తుల ఓబిసి కోసం ఎమ్మెల్యేతో కలిసి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పీటీసీ సుమలతకరుణాకర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, స్థానిక సర్పంచ్ రవీంద్రరావు, అలాగే ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లోకేటి నగేష్, గ్రామ అధ్యక్షులు నగేష్, రాష్ట్ర నాయకులు కృష్ణాజీరావు, దిగంబర్‌రావు, చందర్‌రావు, అంజన్‌రావు, రాంబాబు, శివాజీ, వరికల కిషన్‌రావు, ప్రజాప్రతినిధులు, ఆరె కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రీతి ఆత్మహత్య ఘటనలో అనుమానాలు నివృత్తి చేయాలి



నవతెలంగాణ-హన్మకొండ

ఆత్మహత్య చేసుకున్న డాక్టర్ ప్రీతినాయక్ ఆత్మహత్యా ఘటనలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వాటిని నివత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉం దని మాజీ మంత్రి జాతీయ బంజారా సేవా సంఘం అధ్యక్షులు అమర్ సింగ్ తిలావత్ డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డాక్టర్ ప్రీతి నాయక్ మరణం అనేక అనుమానాలకు తావిస్తుందని ఆమెది ఆత్మహత్య కాదని హత్యగానే పరిగణిస్తామని అన్నారు. ఈ హత్యను ఆత్మహత్యగా చిత్రీకంచడానికి సంబంధిత అధికారులు కేఎంసి ప్రిన్సిపల్, అనస్థీషియా ఓఎస్డి, ఎంజీఎం సూపర్డెంట్ ముగ్గురు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని వీరిని ముగ్గురిని వెంటనే సస్పెండ్ చేయను డిమాండ్ చేశారు. ప్రీతి ఆత్మహత్య చేసుకున్న తర్వాత నిందితుడు సైఫ్ సెల్ ను మాత్రమే పోలీసులు స్వాధీనం చేసుకున్నారని కానీ ఆ ఘటనకు కారకులైన అనస్థీషియా ఓఎస్డి సెల్ ను ఎందుకు పోలీసులు స్వాధీనపరచుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పోలీసులు ప్రీతి ఇది హత్య ఆత్మహత్య ప్రజలకు వివరించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని వెంటనే పోలీసులు ఆమె మరణం పై పూర్తి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఈశ్వర్ సింగ్, సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మేనబోయిన సాంబయ్య యాదవ్, అజ్మీర వెంకట్ ,ఎల్ హెచ్ పి ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు లావుడ్య శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ కిషన్ నాయక్, బానోతు సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెగిపడిన 11 కేవీ విద్యుత్ వైరు - కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్



నవతెలంగాణ-శాయంపేట

కోతులు కొట్టుకుంటూ విద్యుత్ వైర్ మీద పడటంతో 11కేవీ విద్యుత్ వైరు తెగిపడి మిగిలిన రెండు వైర్లపై పడడంతో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ కాలిపోయింది. దీంతోవిద్యుత్ సబ్‌స్టేషన్ లో ఎల్‌టీ ఫ్యూజులు కొట్టివేయడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వివరాల్లోకి వెళితే. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కోతులు కొట్టుకుంటూ విద్యుత్ వైర్‌పై పడటంతో 11 కెవి విద్యుత్ వైరు తెగి మిగిలిన రెండు వైర్లపై పడడంతో ఒక్కసారిగా మంటలు లేచి భారీశబ్దం వచ్చింది. ఎంపీడీవో కార్యాలయం ముందున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి ఒక్కసారిగా మంటలు లేచాయి. దీంతో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఎల్‌టీ ఫ్యూజులు కొట్టివేయడంతో సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ వైరు రోడ్డుపై పడినప్పటికీ సరఫరా లేకపోవడంతో ఎలాంటి నష్టం జరగలేదు. ఒకేసారి విద్యుత్ వైర్ తెగిపోయి పడిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయి మంటలు లేవడంతో ప్రజలకు ఏం జరుగుతుందో అర్థంకాక ఆ ప్రదేశాల నుండి పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేసి మరమ్మతు పనులు చేపడుతున్నారు.

చెరువు ఆక్రమణలను తొలగించాలి

నవతెలంగాణ-కాజీపేట

చెరువు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజీపేట మండలం మడికొండ గ్రామ పరిధిలోని 311 సర్వే నంబర్ లో 23ఎకరాల విస్తీర్ణంలో కొత్తకుంట చెరువు ఉంది. చెరువు పై దాదాపు 1000 ముదిరాజ్ కుటుంబాలు చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్నాయి. చెరువు ఫుల్ ట్యాంక్ లిమిట్ చట్టం ప్రకారం కొంత భూమి పట్టా కలిగి ఉన్నప్పటికీ సాగు మాత్రమే చేసుకోవాలి కానీ ఆక్రమణ చేయరాదు అనే నిబంధనను అతిక్రమించి కొందరు ప్రైవేట్ వ్యక్తులతో పాటు మరికొందరు రాజకీయ నాయకులు, గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ కార్పోరేట్ అవాల రాధికరెడ్డి కలిసి జెసిబి సహాయంతో ఇటీవల చెరువులో అక్రమ తవ్వకాలు చేస్తూ వెంచర్లు చేసే ప్రయత్నం చేస్తున్నారు. చెరువు తవ్వకాలను నిలిపివేయాలని ముదిరాజ్లు అడ్డుకోగా వారితో వారించారన్నారు. చెరువు అక్రమన విషయం పై ఇరిగేషన్, రెవిన్యూ శాఖ అధికారులు తాత్సర్యం చేయకుండా కబ్జాదారులపై చర్యలు తీసుకుని చెరువులపై జీవనం సాగిస్తున్న ముదిరాజ్ ల చెరువులను కాపాడాలన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-నెక్కొండ

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన నెక్కొండ ఎంపీడీఓ ఆఫీస్ సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం. సోమవారం ఉదయం (60) ఏళ్లకుపైగా వయసు ఉన్న వ్యక్తి రైలు కిందపడి మరణించాడు. మృతుడి తల, మొండెంవేరై మృతి చెందా డు. మృతుడి ఎత్తు 5.6, చామన ఛాయా, గోధుమ రంగు ఫుల్‌షర్ట్, తెలుపు రంగు ధోతి ధరించాడు. చనిపోయిన వ్యక్తివద్ద ఎలాంటి గుర్తింపు కార్డు లేని కారణంగా ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని ఎంజీఎం హాస్పిటల్ మార్చురీకి తరలించామన్నారు. చనిపోయిన వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిస్తే 9959425483, 9440627532 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

వడిచర్ల పూర్ణచందర్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లా వడ్డేపల్లి గ్రామ సప్తగిరి కాలనీ చెందిన వి.పూర్ణచందర్ వరంగల్ జిల్లా నర్సంపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఒప్పంద అధ్యాపకులు వడిచర్ల పూర్ణచందర్‌కు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వి ధనలక్ష్మి పర్యవేక్షణలో స్కేలబుల్ ఆపర్చుని స్టిక్ ఎనర్జీ ఎఫీషియెంట్ రూటింగ్ ఎ నోవెల్ కస్టర్ అప్రోచ్ ఇన్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్కింగ్ అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి గాను ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ వర్దిని మార్చి 9న డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజున ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట లో జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ తోట రమేష్, కళాశాల ఐక్యూఎస్సీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీనాథ్ ఇతర అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది పూర్ణచందర్‌కు అభినందనలు తెలియజేశారు.

ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలకు ఆహ్వానం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో ఈ నెల 16,17,18 తేదీలలో నివహించనున్న శ్రీగంగమ్మ తల్లి ఉత్సవ మూర్తి విమాన శిఖర ఎల్లమ్మ ధ్వజ స్తంభం యంత్ర ప్రతిష్ఠ మహోత్సవాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు అరూరి రమేష్‌ను సోమవారం ఆయన స్వగహానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ను ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ బానోత్ సింగులాల్, దేవాలయ వైస్ చైర్మన్ శీ లం నాగరాజు, కార్యదర్శి వక్కల రాజు, కోశాధికారి పెండ్లి రమేష్, కమిటీ మెంబర్ పెండ్లి రవి, గ్రామ ఎంపీటీసీ కోల మల్లయ్య, మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడలో మహిళలది కీలక పాత్ర



నవతెలంగాణ-శాయంపేట

స్త్రీమూర్తి తల్లి, చెల్లి, సోదరి, ఆలి, కూతురు ల అనేక పాత్రలు పోషిస్తూ మానవ మనుగడలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈనాడు జర్నలిజం స్కూల్ మాజీ ప్రిన్సిపాల్ శంకర్ నారాయణ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సామాజిక రచయితల సంఘం, జోర్దార్ దినపత్రిక ఆధ్వర్యంలో సంయుక్తంగా హనుమకొండలోని పిరమిడ్ కేంద్రంలో కవీ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమ్మేళనంలో మహిళలపై కవిత రాసిన శాయంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథ పాలకుడు కందగట్ల జనార్దన్, పత్తిపాక కు చెందిన వర్ధమాన గేయ రచయిత మగ్గం సుమన్ ను ప్రశంసాపత్రంతో పాటు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక రచయితల సంఘం, జోర్దార్ దినపత్రిక, కవి గాయకులకు, సాహితీవేత్తలకు పేరుపేరునా కతజ్ఞతలు తెలియజేశారు.

నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి ఆత్మకూరు వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు శాయంపేటలో నిలిచిపోయాయని, ప్రస్తుతం చేపడుతున్న రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య అధికారులను కోరారు. శాయంపేటలో చేపడుతున్న పనులు 24 ఫీట్లతో, రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆయన సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాందారిపేట నుండి ప్రగతి సింగారం వరకు చేపట్టిన రోడ్డు పనులలో విద్యుత్ స్తంభాలను క్రమబద్ధీకరించకుండానే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేశారని తెలిపారు. శాయంపేటలో చేపడుతున్న రోడ్డు పనులు ఎస్టిమేషన్లో ఉన్న అగ్రిమెంట్ ప్రకారం 24ఫీట్లతో రోడ్డు పనులు చేపట్టాలని, ముందుగా విద్యుత్ స్తంభాలను క్రమబద్ధీకరించాలని ఆయన కోరారు.

కేఎంసీలో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ మెడికల్ కళాశాలలో డిఎం, ఎండి సీట్ల ప్రారంభిస్తున్న సందర్భంగా నేషనల్ మెడికల్ కమిషన్ ప్రతినిధుల బందం సోమవారం మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసింది. కేఎంసీలోనీ సూపర్ స్పెషాలిటీ నేఫ్రాలజీ విభాగంలో ఐదు డిఎం సీట్లు, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగంలో ఐదు ఎండి సీట్లు, గైనకాలజీ విభాగంలో ఐదు సీట్లు మానసిక ఆరోగ్య విభాగంలో నాలుగు సీట్లు కంటి చికిత్సవిభాగం అయిన ఆప్తమాలోజి చెవి, ముక్కు, గొంతు, విభాగంలో ఒక సీటు కోసం మొత్తం 7 విభాగాలలో నేషనల్ మెడికల్ కమిషన్ వారు తనిఖీలు నిర్వహించి సీట్లను ధృవీకరించారు.

కాంగ్రెస్ నుండి సర్పంచ్ సస్పెన్షన్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ పేరుమాండ్ల శ్రీధర్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాటుపడుతున్న కారణంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
3
మహబూబాబాద్, జనగామ, ములుగు
మంగళవారం 14.03.2023





ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు తిమ్మంపేట విద్యార్థి

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థి దోమల రవికి 2022-23 సంవత్సరానికిగాను నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూరాకుల రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కాలర్ షిప్ నుండి ప్రతి నెల వెయ్యి రూపాయల చొప్పున ఐదు సంవత్సరాల పాటు విద్యార్థికి ప్రభుత్వం పారితోషికం బ్యాంకు ఖాతలో జమ చేస్తుందన్నారు. మండలంలో కేవలం తిమ్మంపేట జడ్పిహెచ్ ఎస్ పాఠశాల నుండి రవి ఎన్ఎంఎంఎస్ కు సెలెక్ట్ ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మిషన్ భగీరథ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణంలోని గాయత్రి గుట్ట వద్ద జరుగుతున్న మిషన్ భగీరథ పైపులైన్ ఇంట్రా కనెక్షన్ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను త్వరగా పూర్తి చేసి పట్టణంలో నీటి సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని పలు సూచనలు చేసారు. అనంతరం పాత ఇంటెక్వెల్‌ను సందర్శించారు. వారి వెంట ఏఈ సురేష్ , మిషన్ భగీరథ ఇంజనీర్ రాజేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

బద్రు మరణం పార్టీకి తీరని లోటు

సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని సంతులాల్ పోడు తండాకి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు గుగులోత్‌బద్రు సంతాపసభ కలింగరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ బద్రు నాయక్ మరణం భారత కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. సంతులాల్ పోడు తండాలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుండే వాడిని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బయ్యారం, గార్ల మండల కార్యదర్శులు సారిక శ్రీనివాస్, జంపాల వెంకన్న, నాదెండ్ల పద్మ, రంగయ్య, నాగేశ్వరరావు, గంగరబోయిన రాజు, వీరమల్లు, మేకరబోయిన శ్రీనివాస్, బానోత్ బిచ్చా, స్వామి, కృష్ణ మూర్తి, శివ, గంగయ్య, కుటుంబ సభ్యులు రవి, నందా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర పర్యవేక్షణ బృందం సందర్శన



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సోమవారం రాష్ట్ర పర్యవేక్షణ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా జీకే పేట ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో, మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల ప్రీ ఫైనల్, నిర్మాణాత్మక మూల్యాంకనం నందు విద్యార్థుల ఫలితాలను పరిశీలించారు. ఇటీవల నిర్వహించిన మొదటి ప్రీ ఫైనల్ పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించారు. వివిధ అంశాలలో వెనుకబడిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకొని తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. అనంతరం ఎస్‌సీఆర్‌టి ప్రొఫెసర్ శంకరయ్య ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు చేసిన కృషిని అభినందించారు. కరోనా పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులకు రెండు సంవత్సరాలు విద్యకు పాఠశాలలకు దూరంగా ఉండటం వలన కొంత వెనుకబాటు ఉన్నారని, కాబట్టి ఇప్పటికే ఇంకా 20 రోజుల సమయం ఉన్నందున అదే కృషితో వంద శాతం ఫలితాలు సాధించుటకు తల్లిదండ్రుల సహకారం కూడా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు డి. అనిల్ కుమార్, సిహెచ్ శేషు, రమేష్, మండల విద్యాధికారి పూల్ చంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం అందించాలి

చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు తగిన పోషకాహారాన్ని అందించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు చాంబర్ ఆఫ్ కామర్స్‌లో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు జలకం శ్రీనివాస్, సిడబ్ల్యూసి చైర్మన్ నాగవాణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎనమనేని శ్రీనివాసరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పోషకాహార లోపం లేని రాష్ట్రంగా తయారు చేయడమే లక్ష్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతుందని అన్నారు. చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించడం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అలాగే గృహహింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, లైంగిక హింస, ఆడపిల్లలపై అరాచకం వీటి నివారణ కోసం మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 ద్వారా మహిళలకు కౌన్సిలింగ్, రక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. హింసకు గురైన మహిళలకు, బాలికలకు అవసరమైన సేవలను సఖి కేంద్రం అందిస్తుందన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మహిళలకు సన్మానం చేశారు. కో ఆప్షన్ సభ్యులు జలగం శ్రీనివాస్ పదివేల రూపాయలతో అంగన్వాడి సెంటర్లకు వేయింగ్ మిషన్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ హైమావతి, ఏసిడిపిఓ ఇందిరమ్మ, సూపర్వైజర్లు మల్లీశ్వరి, కవిత, విజయ, శోభ, ఉష, సునీత, గౌసియా సఖి కోఆర్డినేటర్ సరస్వతి, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాగృతి కవిత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ములుగు



భారత జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోరిక రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు జిల్లా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మనెత్తి,పోరాడి స్వరాష్ట్రంలో బతుకమ్మని విశ్వ వ్యాపితం చేసిన ఘనత కవితకు దక్కిందని అని అన్నారు. జాగృతి సంస్థ ఏర్పాటు చేసి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలును కాపాడుతూ, ఉద్యమంలో తనదైన శైలిలో ముందుకు సాగారని అన్నారు. సంస్థ ద్వారా ఎంతో మందికి సహాయం చేస్తూ, గల్ఫ్ కార్మికుల పాలిట దేవతగా కవిత ఉన్నారని అన్నారు. మారుతున్న రాజకీయ పరిణామాల వల్ల కవితపై ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు కవిత అధిరోహించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ములుగు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కేక్ కట్ చేసి, రోగులు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినోత్సవ వేడుకలను సోమవారం మహబూబాబాద్‌లోని ఎంపీ మాలోత్ కవిత క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీ కవిత ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎంపీ కవిత ఫోటోలతో ఉన్న టీ కప్పులను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, బూర్ల ప్రభాకర్ గౌడ్, జానీ, బోడ లక్ష్మణ్, పొన్నాల యుగేందర్, ఆసిఫ్ అలీ, మనాది రాజేష్, బానోత్ రాము, గుర్రాల సురేష్, గుడ్ల సాంబయ్య ఫజల్, అమీర్ ఖాన్, బాధవత్ వీరన్న మహిళలు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్ పరీక్షలు

విద్యార్థులకు రవాణా, ఇతర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

ఇంటర్ పరీక్షల నిర్వహణపై విద్యా శాఖ మంత్రి జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం



నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించు ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి జిల్లా కలెక్టర్‌లను, సంభందిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ లతో కలిసి ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్‌లు, సంభందిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ వైవి గణేష్‌లతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థుల కోసం రాష్ట్ర యంత్రాంగంప్రత్యేకంగా టెలీమానస్ టోల్‌ఫ్రీ నెంబర్ 14416 ను ఏర్పాటు చేసిందని, పరీక్షల సమయంలో ఆందోళనకు, టెన్షన్‌కు గురయ్యే విద్యార్థులు 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే మానసిక నిపుణులు, వైద్యులు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహిస్తారని, ఈ సదుపాయం పై విద్యార్థుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, అలాగే రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, 040-24601010 నెంబర్ నందు సందేహాల నివృత్తి కోసం సంప్రదించాలని, ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా కంట్రోల్ రూం లు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకుగాను 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, తగిన ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోడం జరిగిందని, సందేహాల నివృత్తి కోసం జిల్లాలో 9059068004, 9618218719 నంబర్లతో కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని, పరీక్ష నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేవని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు పని తీరును ముందస్తుగా పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఐ ఈఓ వెంకటేశ్వర్లు, డిఎంఅండ్ హెచ్ఓ అప్పయ్య, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవీందర్, డిఈ విద్యుత్ శాఖ నారాయణా రావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ రామ మూర్తి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్

నవతెలంగాణ-ములుగు



పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్ 10వ తరగతి పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ 10వ తరగతి పరీక్షల నిర్వహణకు చేపట్ట వలసిన పనులను సమీక్షిస్తూ, వచ్చే ఏప్రిల్ 3వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను అధికారులు పరస్పర సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 115 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 21 పరీక్షా కేంద్రాల ద్వారా 3170 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్ పనిచేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షకు ముందు, తరువాత పారిశుద్య చర్యలను చేపట్టాలని, టాయిలెట్స్ సరిగా వుండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే నీటి పారుదల శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పోలీసు శాఖ ప్రశ్నా పత్రాల స్టోరేజీ, తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష అనంతరం పరీక్షా పత్రాల తరలింపు ప్రక్రియను పోస్టల్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పరీక్షలు ప్రారంభమై ముగిసేంత వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వైర్లెస్ సెట్‌తో ఒక అధికారి ఎల్లవేళలా అందుబాటులో వుండాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన 2 రూట్లలో ప్రశ్నా పత్రాల పంపిణీ, జవాబు పత్రాలు భద్రపరచు సమయంలో రెవిన్యూ, పోలీసు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, పరీక్ష నిర్వహించే రోజులలో పరీక్షా కేంద్రాల వద్ద జీరాక్సు సెంటర్లు మూసివుంచేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. వైద్య అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్, హెల్త్ కిట్స్ అందుబాటులో వుంచాలని తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయానికి విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో హాజరయ్యేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా అధికారులు ముందస్తు కార్యాచరణతో రూట్ మ్యాపుల ఏర్పాటు ద్వారా సిద్ధంగా వుండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాలలో పరీక్షలు పూర్తి అయ్యే వరకు విద్యుత్ సౌకర్యం ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణను చెక్ లిస్టు ప్రణాళికతో దిగ్విజయంగా నిర్వహించాలన్నారు. ఈసమావేశంలో ఆడిషనల్ ఎస్పీఏఆర్ సదానందం, రామమూర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్, డిఈ విద్యుత్ శాఖ నాగేశ్వర రావు, డిఎంటీఎస్ ఆర్టీసి శంకర్, ఏసిజి ఈ జయదేవ్, డి పిఆర్ఓ రఫీక్, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రవీందర్, వైద్యశాఖ డెమో అధికారి తిరుపతయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టాలి

19న జరిగే సీపీఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి - సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం



కార్పొరేట్ శక్తులకోసమే పనిచేస్తున్న బీజేపీ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఐ(ఎం)పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ అమీషా నేతృత్వంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కోసమే పనిచేస్తుందని ఎద్దేవా చేశారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు ప్రకటిస్తూ పెదాలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పనికి రెండు లక్షల కోట్లు కేటాయించాలని, ఏటా 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు వారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని పేదల ప్రజలు కోరుకుంటుంటే ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసేందుకు సన్నహాలు చేస్తున్నారని ఆరోపించారు. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తున్నారన్నారు.మోడీ విధానాల వల్ల దేశంలో ఏటా 12,600 మంది రైతులు ఆత్మహత్యలు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తుందన్నారు. సిపిఐ(ఎం) అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా వెంకటాపురం మండల కేంద్రంలో ఈ నెల 19న జరిగే సిపిఎం చైతన్య యాత్రలో జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, వంకా రాములు,మండల కమిటీ సభ్యులు గుండమల్ల ప్రసాద్, రాంబాబు కట్ల నరసింహ చారి, చిట్టెం ఆదినారాయణ, కృష్ణ, నరసింహా రావు, మాణిక్యం, శివాజీ, పోషాలు, శ్రీలత, భారతి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల 4 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

సీఐటీయూ జిల్లా జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

నవతెలంగాణ-ములుగు



గ్రామ పంచాయతీ కార్మికుల 4 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆడిషనల్ కలెక్టర్ వైవి గణేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, గ్రామపంచాయతీవర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి రఘు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని తరగతుల ఉద్యోగులకు కొత్త పిఆర్సి ప్రకారం వేతనాలు పెంచి గ్రామపంచాయతీ ఉద్యోగులకు వేతనాలు పెంచకపోవడం చాలా దారుణమన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్ అనే పేరుతో తీవ్ర పని ఒత్తిడి పెంచి మానసిక వేదనకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ విధానం వలన నైపుణ్యం లేని పని వలన ట్రాక్టర్ నడిపే వాళ్ళు, ఎలక్ట్రికల్ పనివాళ్ళు చనిపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 51 జీవో సవరణ చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని అన్నారు.ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని, ఎస్కేడే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆదివారం పండుగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పి ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు. కనీస వేతనంతో పాటు నెలలకు సరైన సమయంలో జీతం ఇవ్వకపోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని అన్నారు. జీవో 60 ను అమలు చేసి కనీస వేతనం 26 వేలు, పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇప్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, ఎండి గఫుర్ పాషా, బిఎస్పి జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్, ముంజల భిక్షపతి సంఘీభావం తెలియజేశారు. గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు జిల్లా నాయకులు సుదర్శన్,జయాకర్, బూడిమే సదయ్య, రజినీకర్ రెడ్డి, బుజ్జిబాబు, నారాయణ, రాజు, ఉప్పలయ్య,ఆనంద్, మరియమ్మ స్వరూప, సాంబయ్య ప్రమీల, భాస్కర్, సారయ్య, శ్రీను, సరోజన, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీపీసీఆర్ వర్క్ షాప్‌లో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



హైదరాబాదులో విశ్వేశ్వరయ్య ఆడిటోరియంలో ఎన్‌సీపీసీఆర్ (నేషనల్ కమిషన్ ఫర్ ప్రొడక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్)న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ వ్యవస్థ, స్కూల్ ఎడ్యుకేషన్ సిస్టం విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ అండ్ స్కూల్ డెవలప్మెంట్ పై ఐదు రాష్ట్రాలు (కేరళ,కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) నిర్వహించిన రీజినల్ లెవెల్ వర్క్ షాప్‌లో పాల్గొన్న జనగామ జిల్లా సీఈవో (డీపీవో) వసంత, బచ్చన్నపేట ఎంపీడీవో రఘురామ కృష్ణ, జనగామ నియోజకవర్గం నుండి విఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి, గంగాపూర్ పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకం కళ్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు అండ అని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు.రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పేద,మధ్యతరగతి సుమారు 11 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను స్థానిక తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్‌తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా పేద ఆడపిల్లల పెళ్లిళ్లచేయడానికి తల్లిదండ్రులు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో కేసీఆర్ కానుకగా కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజా సంక్షేమ పాలనలో దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం నెంబర్ వన్‌గా నిలిచిందని,అన్ని వర్గాల ప్రజలకు అండదండగా తెలంగాణ ప్రభుత్వం ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిటిసిలు వల్లపు దేవమ్మ, సర్పంచ్‌లు మోత్కూరి రవీంద్ర చారి, అధికారులు ఎంపీవో గౌస్, ఏపీవో హేమంత్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- దంతాలపల్లి



మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన ఇద్దరికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ.1.55 వేలను, చిత్తలూరి అరుణ,1.25వేలు, పులిగుజ్జ వీరమ్మకు 30వేలు చెక్కును సోమవారం సర్పంచ్ పెండ్యాల నరేష్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు పూజారి సుధాకర్, నాయకులు పూజారి వెంకన్న, గుండ్ల యాదయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ హనుమండ్ల శ్రీనివాస రెడ్డి పెద్ద కుమారుడు అనుమాండ్ల రవీందర్ రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. వారి మృత దేహానికి స్థానిక జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మండల రైతు బంధు కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, ట్రస్ట్ ప్రతినిధి హనుమండ్ల తిరుపతి రెడ్డి, చర్లపాలెం మాజీ సర్పంచ్ పెరేటి నర్మదా యాకుబ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు రాయిశెట్టి వెంకన్న, మండల అధికార ప్రతినిధి ధర్మారపు నాగయ్య, మాజీ ఎంపీపీ గంపల శంకరయ్య, పీఎం కృష్ణారెడ్డి, యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతూ వారి ఉన్నత చదువుకు సహకరించాలని వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు వజినపెల్లి అనిల్, దీప అన్నారు సోమవారం మండలంలోని గుర్తురు మోడల్ స్కూల్‌లో 120 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ చేశారు.జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జామెట్రిక్ బాక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడుల పంపిణీ చేయడం అభినందనీయమని, ఇకముందు కూడా విద్యార్థులకు అన్ని సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి చిదిరాల నవీన్, బిజ్జాల అనిల్, పిల్లల మర్రి శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థులు ఎస్ఎస్‌సీ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని హై స్కూల్‌లో కస్తూరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చరణ్ సహకారంతో, తొర్రూర్ మాజీ సర్పంచ్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో మరింతగా రాణించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు కోసం సహకారం అందించనున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ డాక్టర్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డు కావద్దని విద్యార్థులంతా చదువుపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదవాలని స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బివి రావు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు బిజ్జాల మాధవి అనిల్, ధరావత్ సునీత జయసింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రికవరీ చేస్తే సరిపోతుందా..? సస్పెండ్ చేయరా..?

కాంగ్రెస్ జనగామ నియోజక వర్గ కిసాన్ కో-ఆర్డినేటర్ జంగిటి నరేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని నారాయణపూర్ జనవరి 25 గ్రామ మాజీ, ప్రస్తుత సర్పంచ్ లు స్వచ్ఛ భారత్ మిషన్ (మరుగు దొడ్ల) అవకతవకల విషయంలో గత ఏడాది గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జంగిటి నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లోకాయుక్తలో కేస్ నమోదు చేయడం జరిగింది.అనేక వాయిదాల తరువాత చివరి దశలో వాదనలు వినిపించారు. ఫిర్యాదు మేరకు నారాయణపూర్ గ్రామానికి రికార్డ్ తనిఖీ నిమిత్తం వచ్చిన జిల్లా పంచాయితీ అధికారి రంగాచారీ, డిఎల్పిఓ గంగా భవాని, ఎస్‌బీఎం జిల్లా కో-ఆర్డినేటర్ కరుణాకర్ పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన పిదప నిజంగానే ఉద్దేశపూర్వకంగానే సర్పంచ్ మసపేట రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయితీ, స్వచ్ఛ భారత్ మిషన్ మరుగు దొడ్ల నిర్మాణం డబ్బులు తన స్వంతనికి వాడుకున్నారని నివేదిక అందజేశరని తెలిపారు. అంతే కాకుండా గ్రామ సర్పంచ్‌ది తప్పు అని రుజువు అయినందున తాను వాడుకున్న డబ్బును తిరిగి గ్రామ ఎస్‌బీఎం అకౌంట్‌కు 3,60,000/ రూపాయలు జమ చేయటం జరిగిందన్నారు.గ్రామపంచాయితీ అకౌంట్‌కి, ట్రెజరీ అకౌంట్‌కి 2,32,804/ రూపాయలు జమ చేయటం జరిగింది, తన స్వంతనికి వాడుకున్నందుకు పిఆర్ ఎసిటి 37 సెక్షన్ 1 ప్రకారం, తేదీ 18-06-2021 నాడు సర్పంచ్‌కు షోకాస్ నోటీస్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఇచ్చినప్పటికీ కావాలని గ్రామ పంచాయితీ కళ్ళు కప్పి అవినీతికి పాల్పడిన సర్పంచ్‌ని పదవి నుంచి తొలగించాలని, ఎన్నికల్లో జీవితకాలం పోటీచేసేఅర్హతను విధించాలని లోకా యుక్తజస్టిస్ నిరంజన్‌రావును కోరడం జరిగిందని తెలిపారు.

జస్టిస్ నిరంజన్ రావు ఆదేశం...

నారాయణపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో ఉద్దేశపూర్వకంగా సుమారు 6 లక్షల రూపాయలు స్వంతనికి వాడుకొని అధికారుల షోకాస్ నోటీస్ అనంతరం గ్రామ పంచాయితీకీ తిరిగి జమ చేసారు. కాబట్టి తప్పు రుజువు అయినందున మళ్ళీ ఒకసారి పునః పరిశీలన అనంతరం తదుపరి చర్య 15 రోజులలో తీసుకోని కోర్టు ఆర్డర్‌ను జిల్లా కలెక్టర్‌కు, జంగిటి నరేష్‌కు చెరొక కాపీని పంపిస్తానని జస్టిస్ నిరంజన్ రావు ఆదేశం జారీ చేయడం జరిగిందని తెలిపారు.

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కారించాలి

జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్, లోకల్ బాడీ ఇలా త్రిపాఠీ, అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్‌లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ నేరుగా స్వీకరించారు. సంబంధిత శాఖలకు సిఫారసు చేశారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 30 రాగా అందులో 11 రెవిన్యూ శాఖకు సంబంధించినవి, మిగతావి 19 ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రతి మండల కేంద్రంలో ఒకరోజు రాత్రి బస చేసి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నివేదికలు రూపొందించాలన్నారు. ప్రతిరోజు ఇంటింటికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ సూచించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ప్రిస్క్రిప్షన్ కళ్ళ అద్దాలు పంపిణీ ఎలా జరుగుతున్నది, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పదవ తరగత పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల హాజరుశాతం పరిశీలించాలని, హాస్టల్లోనూ విద్యార్థులకు అందిస్తున్న వసతులను పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే.రమాదేవి, డిఆర్‌డిఓ నాగ పద్మజ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, సిపిఓ ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డిపిఓ వెంకయ్య, డిసిఓ సర్దార్ సింగ్, డివైహెచ్ఓ విజయభాస్కర్, డిడబ్ల్యూ ప్రేమలత, ఎస్సి వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఎంవిఐ శ్రీనివాస్, డివైయస్ఓ వెంకటరమణ చారి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, అధికారులు పాల్గొన్నారు.





ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి



ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని మండల అధ్యక్ష కార్యదర్శులు జన్నూ విజయ్,సురం రితీవిక్ సోమవారం ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దేవరాజం కు వినతి పత్రం అందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఒక్క నిమిషం సమయం విధానం ఎత్తువెయ్యలని, మారుమూల ప్రాంతం నుండి వచ్చే ప్రతి విద్యార్థి బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చెన్నూరు రాజు ,వావిలాల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం కల్యాణ లక్ష్మి చెక్కులను ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ, తహశీల్దార్ శంకర్, ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్, మంచినీళ్లదుర్గయ్య, సర్పంచులు అశోకరావు, కోట లక్ష్మి సమ్మయ్య, వేమునూరు రమాదేవి చంద్రశేఖర్, డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ ఆర్ఐ సౌభాగ్యవతిమండలంలోని కాంగ్రెస్కు సంబంధించిన ఎంపిటిసిలుబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబాబు, మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని అదేవిధంగా బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనకాల పట్టణ ప్రజల సౌకర్యార్థం రెండు కోట్ల ఆరు లక్షలతో నిర్మించిన కూరగాయల మార్కెట్ ను అదేవిధంగా కోటి 40 లక్షలతో నిర్మించిన నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దివాకర లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌టి రామారావు చొరవతో భూపాలపల్లిలో ఉన్న నల్లబంగారాన్ని వెలికి తీసిన నాటి నుంచి కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి నేడు పారిశ్రామిక ప్రాంతంగా దినదినం అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. 130కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిధులు మంజూరయ్యాయని రూ.70 కోట్లతో కుందురుపల్లి నుంచి బాంబుల గడ్డ వరకు రహదారి వెడల్పు, సైడ్ డ్రైన్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఇటీవల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు భూపాలపల్లి మున్సిపాలిటీ రూ.50కోట్ల నిధులను మంజూరు చేశారని త్వరలోనే అభివృద్ధి పనులకు రూపకల్పన చేసి త్వరలోనే పనులను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. భూపాలపల్లిలో సింగరేణి కార్మికులకు మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 1000 క్వార్టర్స్ నిర్మించడం జరిగింది. మళ్ళీ ఇటీవలే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో మరో 1000 క్వార్టర్స్ ని నిర్మించుకుని



ఇటీవలే ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే మార్కెట్ ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మార్కెట్ యార్డ్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాణ్యమైన కూరగాయలను విక్రయించాలని సూచించారు. భూపాలపల్లి అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంటే ప్రతిపక్ష నాయకులు కళ్ళు లేని వారిలా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ కమిషనర్ పి అవినాష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పగడ్బందీగా నిర్వహించాలి

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- పరీక్షలు నిర్వహిచేందుకు సర్వం సిద్ధం..
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుండి ఏప్రిల్ 1వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ను పగడ్బందీగా నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఇంటర్మీడియట్ కమిషనర్ నవీన్ మిట్టల్ ,ప్రిన్సిపాల్ సెక్రటరీ వాకాటి కరుణ, తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు కావలసిన మౌళిక సదుపాయాలతో పాటు విద్యుత్ మరియు సి సి కెమెరాల ఏర్పాటు తో పాటు మరుగుదొడ్లు, ఆరోగ్య శాఖ నుండి ఒక ఆశ ఏ ఎన్ ఎం లను ఏర్పాటు చేసి ఎమర్జెన్సీ మెడికల్ కిట్ మరియు ఓ ఆర్ యెస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకునే విదంగా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లను కోరారు వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మంత్రి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 8 సెంటర్లలో పరీక్షలు నిర్వహిచేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పోలీస్ సిబ్బంది,ఆరోగ్య శాఖ, పోస్ట్ సిబ్బంది, రవాణా శాఖ, మరియు రెవెన్యూ సిబ్బంది అవసరమైన అన్ని శాఖల అధికారులు సిబ్బంది ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు అలాగే పరీక్షలు రాసే విద్యార్థులకు తగు సలహాలు



సూచనలు అందచేసి మానసిక ఒత్తిడి కి గురికాకుండా ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసేటట్టు ఏర్పాట్లు చేశామని అభ్యర్థు లకు ఏమైనా సందేహాలు ఉంటే సలహాలు సూచనలు ఇవ్వడానికి రాష్ట్రస్థాయిలో టేలిమానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను ఏర్పాటు చేశామని ఈ నంబర్లో మానసిక వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారని కలెక్టర్ అన్నారు పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అని విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాసేలా చర్యలు చేపట్టామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కె దేవరాజం, ఆర్ డి ఓ కె శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్, అవినాష్,టి యెస్ ఆర్టీసీ, విద్యుత్, పోస్టల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు చట్టపరంగా న్యాయం చేయాలి

- జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలు న్యాయం కోసం పోలీసు స్టేషన్ కు వస్తే చట్టపరంగా న్యాయం చేయాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా 13 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా సమస్యలు ఉంటే బాధితులు నిర్భయంగా, స్వేచ్ఛగా వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. చట్ట పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎళ్ల వేళలా కృషి చేయాలని అన్నారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను పోలీసులకు తెలపాలని, ప్రజల పిర్యాదుల పట్ల పోలీసులు ఎలాంటి అలసత్వానికి చోటు ఇవ్వోద్దని, బాధితుల పిర్యాదుల పై విచారణ జరిపి చట్ట పరంగా న్యాయం చేయాలని, పోలీసు అధికారులను ఆదేశించారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన



నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండలంలోని అంబటిపల్లి గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేసిన నర్సరీనిఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ తనిఖీ చేసినారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గారికి పలు సూచనలు జారీ చేసినారు. ముఖ్యంగా నర్సరీలోని పాలిథిన్ బ్యాగులో నాటిన విత్తనాలలో సుమారు 20% మొలకెత్తినందున అట్టి బ్యాగులను గుర్తించి షి ఫ్టింగ్ అండ్ గ్రేడింగ్ ప్రక్రియ నిర్వహించి అట్టిఖాలి పాలిథిన్ బ్యాగులలో స్థానికంగా లభ్యమయ్యే విత్తనాలను కొనుగోలు చేసి తిరిగి గింజలను విత్తాలని ఈ విధంగా నర్సరీ టార్గెట్ మేరకు 100% మొక్కలు బ్రతికే విధంగా గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వనసేవక్ తో ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో మొక్కలకు నీటిని పట్టించాలని ఆదేశించినారు. వారితో మండల పంచాయతీ అధికారి ప్రసాద్ , ఉపాధి హామీ ఏపీవో రమేష్ పంచాయతీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజబాబు, వనసేవక్ ఉన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ చిట్యాల

మండలంలోని జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్ తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మతి చెందాడు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మతుడు చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు ,నాయకులు పిట్ట సురేష్ బాబు, స్వామి దాస్, గుండా రవీందర్, ఎంపీటీసీ జంపుల తిరుపతి మతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

టీఎస్ పి ఎస్ సి ప్రశ్నా పత్రాల లీక్‌లో ప్రమేయం ఉన్నా అధికారులను సస్పెండ్ చేయాలి

- బిజే వైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్

నవతెలంగాణ-గణపురం

టీఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాల లీకేజీలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్క అధికారిని సస్పెండ్ చేయా లని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది తెలంగాణ నిరుద్యోగుల యువకుల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. వందలాది మంది యువకులు విద్యార్థుల ప్రాణ త్యాగలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో లీక్ చేయడం సరికాదన్నారు. సకాలంలో ఉద్యోగ ఖాళీలను గుర్తించి ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్ పి ఎస్ సి చైర్మన్ జనార్దన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని ప్రశ్న పత్రాల లీక్ లో నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

చల్లగరిగలో ఆస్కార్ అవార్డు సంబరాలు

నవతెలంగాణ-చిట్యాల

ఆస్కార్ అవార్డు అందుకున్న సినీ గేయ రచయిత కనుకుంట్ల చంద్రబోస్ స్వగ్రామం మండలంలోని చల్లగరిగే గ్రామం కావడంతో గ్రామంలో ఎంపీపీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ తెలుగోడుగా దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన తమ గ్రామానికి చెందిన చంద్ర బోస్కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో దేశం గర్వపడే అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చల్లగరిగ గ్రామానికి చెందిన చంద్రబోస్ వర్ధమాన సినీ గేయ రచయితగా ఎన్నో అవార్డులు అందుకొని , సుమారు 3000 సినీ పాటలను రచించి అత్యున్నత స్థానంలో నిలిచారని అన్నారు. నేడు ఆస్కార్ అవార్డు నందు కోవడం ఆనందంగా ఉందని ఎంపీపీ అన్నారు. గ్రామ ఖ్యాతితోపాటు , మండల, జిల్లా, రాష్ట్ర, దేశ ఖ్యాతి ప్రపంచానికి చాటారని అభినందించారు. కార్యక్రమంలో



గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి

భారత జాగతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 45 వ జన్మదిన పురస్కరించుకొని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కవితకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటారాణిసిద్ధు, గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం కుమార్ రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

భారత జాగతి ఆధ్వర్యంలో వేడుకలు

భారత జాగతి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని భారత జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జాగతి నాయకులు చికటి గణేష్ , అభిలాష్ రెడ్డి , సందిప్ గౌడ్ , తుండ్ల గణేష్ , బద్దెల వంశి , సాయికుమార్ , వినయ్ కుమార్ , రాజ్ కుమార్, వినయ్ , పవన్ కల్యాణ్ ,వర్మ , శ్రీనివాస్ రెడ్డి, సాయి, శ్రీరాజ్ , రాకేష్ , శ్రీరామ్ , మనోజ్ , కుమార్ , సతిష్ , లతోపాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



కాటారం : కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో భారత జాగతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత చేస్తున్న మహిళ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని , ప్రతి ఒక్క మహిళ వెన్నంటే ఉంటూ రిజర్వేషన్ కల్పించే దిశగా పోరాటం చేసి భారత దేశ అభివృద్ధికి ప్రతి ఒక్క మహిళ తోడ్పాటు అందించాలని కోరారు. ఒక మహిళ అనుకుంటే కానీ పని అంటూ లేదని, ప్రతి ఒక్కరు భవిష్యత్తు త్వరలో ఒక ఆదర్శంగా ఉండాలని, ప్రతి ఒక్క మహిళ సాదరికత కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లయ్య, దబ్బెట రాజేష్, అర్జయ్యా పవన్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఓసి త్రీ మట్టి రియల్ ఎస్టేట్ భూములకు తరలింపు

- సింగరేణి అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కు?
- ములుగు జిల్లాకు మట్టిని తరలిస్తున్న వైనం

నవతెలంగాణ గణపురం

సింగరేణి ఓసి త్రీ మట్టిని ములుగు జిల్లాలోని రియల్ ఎస్టేట్ భూములకు తరలిస్తున్నారు. గత వారం రోజులుగా టిప్పర్లను ఏర్పాటు చేసుకొని అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. సింగరేణి ఓసి త్రీ అధికారులు కొండంపల్లి గ్రామానికి చెందిన ఓ భూ నిర్వాసితుడు. అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన ఒకతను. తో కుమ్మక్కై మట్టి దందాను కొనసాగిస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా టిప్పర్లు ను వెళ్తర్లపల్లి . అప్పయ్య పల్లి. మీదుగా ములుగు జిల్లా లోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తున్నారు. అప్పయ్య పల్లి గ్రామం నుండి మట్టి టిప్పర్లు భారీగా పోవడంతో గ్రామంలో దుమ్ము దూళి భారీగా లేవడంతో దానిని కప్పి పుచ్చుకునేందుకు రోడ్డుపై దుమ్ము లేవకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని రోడ్డుమీద చల్లుతున్నారు. ఓసి త్రీ మట్టి నాణ్యత గల మట్టి కావడంతో మంచి డిమాండ్ ఉన్నట్లు తెలుస్తుంది. ఓసి త్రీ మట్టి బయటికి వెళ్లాలంటే పర్మిషన్ ఇవ్వని అధికారులు ములుగు జిల్లాకు తరలించేందుకు ఎలా పర్మిషన్ ఇచ్చారనేది ప్రశ్న. మండలంలో సింగరేణి ఓసి త్రీ ఏర్పడింది. మండల ప్రజలకు మట్టి అవసరం నిమిత్తం కావాలని దరఖాస్తులు చేసుకున్న పర్మిషన్ ఇవ్వని అధికారులు భారీ టిప్పర్లకు ఎలా పరిమిషన్ ఇచ్చారని మండల ప్రజలు సింగరేణి ఓసి త్రీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంగా సింగరేణి ఓసి త్రీ అధికారులకు నవతెలంగాణ ఫోన్ చేయగా వారు ఫోన్ లిఫ్ట్ చేయలేదు.



సింగరేణి ఓ సి త్రీ ముందు ధర్నా చేస్తాం

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుమార్ యాదవ్

సింగరేణి ఓసి త్రీ మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని లేకుంటే ఓసి త్రీ ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కుమార్ యాదవ్ అన్నారు ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ మండల ప్రజలకు మట్టికావాలంటే ఇవ్వని అధికారులు ములుగు జిల్లాకు ఎలా పర్మిషన్ ఇస్తారని ఆయన మండిపడ్డారు సింగరేణి అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారితో కుమ్మక్కై ఈ దందాను కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు అప్పయ్య పల్లి గ్రామంలో ఈ వాహనాలు పోవడం వల్ల దుమ్ము దూళి బాగా లేచి ఇండ్ల మీద పడుతుందన్నారు ఎవరో స్వార్థం కోసం ఈ మట్టి దందాను కొనసాగిస్తున్నారని అది ఆపకుంటే ఓసి త్రీ ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు

పార్టీ కోసం కష్టపడే వరకే పదవులు

నవతెలంగాణ-మహదేవపూర్

పార్టీ కోసం కష్టపడే వరకే పదవులు వస్తాయని టిఆర్ఎస్మంథని నియోజక వర్గ ఇన్చార్జి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ మధు అన్నారు. సోమవారం కాళేశ్వరం దేవస్థానంచైర్మన్ ప్రమాణస్వీకారం సభలో ఆయన మాట్లాడుతూగతంలో డైరెక్టర్లు చైర్మన్లు చేసిన వారుదేవస్థానం అభివృద్ధికి పాటుపడకుండా లడ్డు లేవలేదానే రూమ్ ఇవ్వలేదనిభోజనం చేసనారని అలాకాకుండా దేవస్థానం అభివృద్ధి కోసం ప్రస్తుత చైర్మన్ పాలకవర్గం మంచివారిని ఎన్నుకోవడం జరిగిందనిఆయన సందర్భముగా పేర్కొన్నారు. తన ఎమ్మెల్యే నాలుగు సంవత్సరాలలో నియోజక వర్గంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఆయన పేర్కొంటూ ప్రస్తుత ఎమ్మెల్యేఎలాంటి అభివృద్ధి చేయకుండా కనీసంఆయన గ్రామంలో



పాఠశాలలకు కనీసంబెంచీలు కూడాచేయలేదని ఆయన పేర్కొన్నారు నియోజకవర్గంలో40 సంవత్సరాలు పాలించినవారి కుటుంబంపదవులు వారికి తప్పబడుగు బలహీనవర్గాలల వారికి ఎలాంటిపదవులు ఇవ్వలేదని పేర్కొన్నారుతన పదవి పోయిన తర్వాత ఎందరికో పదవులు వచ్చాయనితనకు పదవి లేకుండా పోయిందనిపదవి పొందిన వారు తన పదవి కోసం కష్టపడాలనిఆయన సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలోభూపాలపల్లి జెడ్పీచైర్ పర్సన్ శ్రీ హర్షిణీ రాకేష్ వరంగల్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిదేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావుమహాదేవపూర్ ఎంపీపీ రాణి బాయ్ కాళేశ్వరం సర్పంచి విన్నపరెడ్డి వసంతా సర్పంచి రేవల్లి మమత సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతిరెడ్డిరాష్ట్ర నాయకులు కాటారంసహకార బ్యాంకు చైర్మన్ నారాయణరెడ్డికాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమతమహాదేవపూర్ కు సంబంధించిన నూతన డైరెక్టర్లుసిద్ధాంతి భాను ప్రకాష్ పద్మా దేవేందర్ రామిరెడ్డి సమ్మయ్యటిఆర్ఎస్ పార్టీకి చెందినమండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు



ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 46 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. . ఈ కార్యక్రమంలో డి పి ఓ ఆశాలత, సి పి ఓ కె.శామ్యూల్ డి ఆర్ డి ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు మిస్సింగ్

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన బీరెల్లి మరియమ్మ (65) అనేక వద్దురాలు మూడు నెలలు గా కనిపించడం లేదు.దీంతో కుటుంబ సభ్యులు సోమవారం పోలీసులను ఆశ్రయించారు.కుమారుడు రవీందర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. చెల్పూర్ గ్రామానికి చెందిన బీరెల్లి మరియమ్మ తన భర్త రాజయ్య మతిని తట్టుకోలేక మనోవేదనకు గురై మతిస్థిమితం కోల్పోయింది. దీనితో తరచు ఆమె ఇంటిని వదిలి వెళ్తూ ఉండేది.వెళ్లినప్పుడల్లా తిరిగి కొద్దీ రోజులకు ఇంటికి వచ్చేది. గత డిసెంబర్ 6న ఇంటి నుండి వెళ్ళిపోయింది. కుటుంబ సభ్యులు మళ్ళీ తిరిగి వస్తుంది అనే భరోసాతో అక్కడ ఇక్కడ వెతికారు. కానీ రోజులు గడిచిన తమ తల్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో బాధితులు పోలీసులకు ఆశ్రయించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.వద్దురాలి ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పిడిసిల్ల జడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసి ప్రశంసలు అందుకున్నారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా పని చేసిన ప్రతి ఒక్కరు తమ యొక్క బోధనలో కలిగిన అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు ప్రధానోపాధ్యాయునిగా బన్ని,ఉపాధ్యాయులుగా సింధూజ,మంజుభార్గవి, సుప్రియ, అభి, సంధ్య, సుమనశ్రీ, స్ఫూర్తి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-టేకుమట్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు క్యాంపులను మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని భూర్నాపల్లి, గుమ్మడవెల్లి గ్రామాలలో సోమవారం ఉచిత కంటి వెలుగు క్యాంపులను స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు కండ్లు ముఖ్య ఆధారమన్నా రు. ప్రతి ఒక్కరు కండ్ల పరీక్ష చేయించుకొని కంటి అద్దాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సురేష్, సర్పంచులు కొండ సర్వేశం, ఆకినపల్లి సంధ్య, ఎంపీటీసీలు పింగిలి వెంకటేశ్వర రెడ్డి, క్యాంపు డాక్టర్లు రవి, రాజకుమారి, ఆప్తోమెట్రిస్టులు రవికాంత్, తిరుపతి, డీఈవోలు రహీం పాషా, ప్రవీణ్, ఏఎన్ఎంలు మంజుల, రేణుక, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన తండాల అభివృద్ధే ప్రభుత్వ సంకల్పం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-కొడకండ్ల

గిరిజన తండాల అభివృద్ధే ప్రభుత్వ సంకల్పమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని చెరువును తండాలో నూతన గ్రామపంచాయతీ భవనానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన తండాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించడం జరిగిందని దశలవారీగా గిరిజన తండాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి మార్కెట్ కమిటీ చైర్మన్ రాము ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, గ్రామ అధ్యక్షుడు సునీత యాకోబు నాయక్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు సోమవారం చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ కోఆర్డినేటర్, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, ఏఎంసి చైర్మన్ గుజ్జరి రాజు, నియోజక వర్గ కోఆర్డినేటర్ ఆకుల కుమార్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, సర్పంచ్ మానస, ఉప సర్పంచ్ బత్తిని శ్రీను, చిర్ర నాగరాజు, శ్యాం, రంగు హరీష్, రాజన్ బాబు, సంపత్ రాజ్, జీడి ఆనందం, వెంకటస్వామి పాల్గొన్నారు.

మా భూములు ఇచ్చేదే లేదు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన రైతులు



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో టెక్స్టైల్ పార్కు మంజూరు కాగా ప్రభుత్వం పేదల భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ టెక్స్టైల్ పార్క్ కోసం రైతుల భూములు ఇచ్చేదే లేదని సోమవారం మండల కేంద్రానికి చెందిన 50 మంది రైతులు తాసిల్దార్ చంద్రమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ టెక్స్టైల్ పార్క్ వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని టెక్స్టైల్ పార్కు పేరుతో రైతుల భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తే పెద్ద ఎత్తున రాస్తారోకోలు చేయడంతోపాటు రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పనులు చేసే వాళ్ళని గెలిపించండి : కొమ్మూరి



నవతెలంగాణ-తరిగొప్పుల

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పని తీరు, నిరంకుశ పాలనను ఎండ గట్టెందుకే గ్రామ గ్రామాన హత్ సే హత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా మండల పరిధిలోని బొంత గట్టు నాగారం, బొత్తలపర్రే, జాల్బాయ్ తండ, కొత్త తండా మాన్సింగ్ తండా, అంక్సాపూర్ సోలిపురం పోతారం గ్రామంలో పర్యటించారు. ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1000కోట్లతో దేవాదుల ద్వారా ఈ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశాను. జలాశయాలు నిర్మిస్తే కనీసం నీళ్ల విడుదల చేయకుండా పంటలను ఎండబెడుతున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం కనీసం పటించుకోవడం లేదన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులే తప్ప కొత్తగా ఏమి కనిపించడం లేదని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల తప్ప డబుల్ బెడ్ రూం ఇళ్ళ జడే లేదని, కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని, ఉద్యోగా నియామకాలు లేక నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. నిజాయితీగా పనిచేసిన ఎక్కడ కూడా అవినీతి చేయలేదని స్థానికుడికే పట్టం కట్టాలని భూములు కబ్జా చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని ఈసారి గద్దె దించాలని హనుమంతపూర్‌లో 70 ఎకరాల భూమిని లంబాడ గిరిజన అక్రమంగా లాక్కున్నాడని, స్థానికేతరుడుని సాగనంపాలని స్థానికుడిగా అవకాశం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వగలబోయిన యాదగిరి, ముడికే కుమార్, పింగిలి ఇంద్రారెడ్డి, అర్జుల పోశి రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి : ఏపీఓ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలో అమలవుతున్న ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచేందుకు టెక్నికల్, ఫీల్డ్అసిస్టెంట్లు చొరవ చూపాలని ఏపీఓ జిల్లా ప్రేమయ్య కోరారు. మండలంలోని నమిలిగొండ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ సరైన కూలీ గిట్టుబాటు రావాలంటే, కనీసం సమయంలో తగిన పనిచేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలను చైతన్యపరిచి పనులకు వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కూలి ఆధార్ నెంబర్‌ను, జాబ్‌కార్డుకు అను సంధానం చేయాలని తెలిపారు. కూలీల పనులు ప్రారంభించినప్పుడు ముగింపు సమయంలో ఫోటోలు తీసి ఆన్లైన్లో సమాచారం అందించాలన్నారు. ప్రతి కూలీ, ఐదు గంటలు పాటు పనిచేసేలా చూడాలని, జరిగిన పనులకు కొలతలు తీసి బిల్లులు చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జేసుమణి, టీఏ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ అమీనా పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడి మృతికి సంతాపం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామ పంచాయితీలో వాటర్ మెన్‌గా పనిచేస్తున్న కొంగరి బాబు(32) మృతి పట్ల చిల్పూర్ మండలంలో పల్లగుట్ట గ్రామంలో పంచాయితీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ, బాబు మృతి పట్ల, పంచాయితీ కార్యాలయ ఆవరణలో మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పంచాయితీ పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమపై దృష్టి ఉంచాలని కోరారు. చాలీ చాలని వేతనాలతో, పెరిగిన ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పాలకులు స్పందించి తమ కష్టార్జితం గమనించి, వేతనాల విషయంలో జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోకారోబార్ ఆనందం, వెంకట్రాజం, డి. రాజేష్, రాజయ్య సాయిలు, భాగ్య, వెంకటయ్య, చేరాలు, రజిత పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 86 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సోమవారం చెక్కులను అందజేశారు. గూడూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రతినిత్యం ప్రజల క్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. అనంతరం గుండెంగా గ్రామ మాజీ ఉపసర్పంచి స్వామి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వివిధ కారణాలతో చనిపోయిన వారికి వడ్డెర గుడానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్, బోల్లపల్లి గ్రామానికి చెందిన హెచ్ సారయ్య,లక్ష్మంపురం తండా గ్రామ పంచాయతీకి చెందిన తేజావత్ మన్సూర్ల కుటుంబాలకు ఇన్సూరెన్స్ రెండు లక్షల చెక్కులను వేరువేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ నాయక్ ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకష్టారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, గూడూరు తహసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, ఎంపీటీసీలు, సర్పంచులు మండలం ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు



నవతెలంగాణ-గూడూరు

గూడూరు తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ఏటూర్‌నాగారంలో గ్రీవెన్స్ డే సందర్భంగా పిఓ ఐటిడిఏ ఏటూర్ నాగారంకు వినతి పత్రం ఎన్‌టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు రామన్న నాయక్ సోమ వారం అందజేశారు. గూడూరు మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో ఏజెన్సీ చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజన ప్రాంతంలో అక్రమాలకు పాల్పడుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

పోడు పట్టాలు ఇవ్వకపోతే కేసీఆర్‌పై యుద్ధమే : సీపీఐ



నవతెలంగాణ-మహబూబాబాద్

తరతరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి వ్వకపోతే కేసీఆర్ ప్రభుత్వం పై యుద్ధం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పోడు భూముల కేసులో సీపీఐ నాయకులు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పోడురైతులకు పట్టాలిస్తానని మభ్యపెడుతున్నారని అన్నారు. పోడు రైతుల ఉసురుపోసుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదు అన్నారు. అనేక దాఫాలుగా వాయిదాలు పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఫిబ్రవరి నెలలో పోడు భూములకు పట్టాలి ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు. ఇంకా ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తక్షణం పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోర్టుకు హాజరైన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.అజయ్ సారథి రెడ్డి, తమ్మెరా విశ్వేశ్వర్ రావు, తోట బిక్షపతి, బానొత్ రాములు, తండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

16,17,18 తేదీల్లో ఐకేపీ వివోఏల సమ్మె

ఏపీఎంకి సమ్మె నోటీసు అందజేసిన వీఓఏలు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకెపి వీవోఎల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 16,17,18 తేదీల్లో రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని సీఐటీయూ అనుబంధ ఐకేపీ విఓఏ యూనియన్ జిల్లా నాయకురాలు నీలం కృష్ణవేణి తెలిపారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఏపీఎం తిలక్‌కి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగిస్తూ మహిళల్లో ఆర్థిక చైతన్యం పెంచడంతో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు. ఇంత వెట్టి చాకిరీ చేస్తున్న వివోఏల శ్రమను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ఫ్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పావుల వడ్డీ, అభయహస్తం మొత్తం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐకెపి వివోఏ యూని యన్ నాయకులు సుధాకర్, పవన్, లలిత, నారాయణ సింగ్, శోభ, లకుపతి, శైలజ, కవిత, రాధిక, స్వరూప, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు సమన్వయంతో పరిష్కరించాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-తొర్రూరు

ప్రజల సమస్యల పరిష్కారార్థం ప్రజావాణి ఫిర్యాదుల సేకరణ విధిగా నిర్వహిస్తూ, ఆయా శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అట్టి ఫిర్యాదుల పరిష్కారముకై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం డివిజన్, మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరిస్తూ, అట్టి సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారికి తగు సూచన సలహాలను అందజేశారు. అధికారులు ప్రజావాణిలో అందజేయు అంశాలకు, అనుగుణంగా సమస్యలపై మరింత అవగాహన ఉంచుకోవాలని, సమస్య వెంటనే అధికారుల ప్రజాప్రతినిధుల దృష్టికి ఫిర్యాదారులు తీసుకురావాలని, అధికారులు ప్రత్యేక చొరవతో సకాలంలో పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా చొరవ తీసుకోవాలని,సమిష్టిగా సమస్యలను పరిష్కరించగలమని, ప్రతి సోమవారం డివిజన్ మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని, పరిష్కరించే వాటిని పరిష్కార మార్గాలను తెలియజేస్తూ,పరిష్కారం కాని వాటికి రాతపూర్వకంగా ఫిర్యాదారులకు అధికారులు తెలియజేయాలని, అట్టి విషయాల్లో జాప్యం వహించరాదని, ఫిర్యాదులను నమోదు చేయాలని మండల, డివిజన్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలో సమస్యలు పేరుకు పోతాయని, ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని కలెక్టర్ అధికారులను కోరారు. తొర్రూర్ పట్టణ చివారులో అన్నారం రోడ్డులో సోమేశ్వర కన్స్ట్రక్షన్స్ వారు నిర్మిస్తున్న 112 రెండు పడకల గదుల ఇండ్లను పూర్తి నిర్మాణం చేసి లబ్దిదారులకు అందించే దిశగా మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

నేటి ప్రజావాణిలో 123 దరఖాస్తులు అందగా భూ వివాదాలు, టెక్నికల్ సమస్యలు, పెన్షన్స్, రెండు పడకల గదులకు, అధికంగా ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎల్.రమేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మురళీధర్, అడిషనల్ డిఆర్‌డిఓ వెంకట్, తహశీల్దార్‌లు నాగేంద్రప్రసాద్, రమేష్ బాబు, ఎంపిఓ గౌస్, ఏపిఓ పార్థసారథి, రాకేష్ హార్టీ కల్చర్, వివిధ శాఖల డిఈలు, ఏఈలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 15న నుండి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 16న పరీక్షలు ప్రారంభం అవుతుండడంతో పరీక్ష నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు ఆధారంగా ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం ప్రిన్సిపాల్,చీఫ్ సూపరింటెండెంట్ అజీజ్ బేగ్ తెలిపారు. కేసముద్రం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒక్కటే పరీక్ష కేంద్రం ఉందని, ప్రథమ సంవత్సరం 314 మంది, ద్వితీయ సంవత్సరం 350మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని,వీరందరికి సరిపడ ఫర్నిచర్,వాటర్ సదుపాయం కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంకు గంట ముందే చేరాలని 9 గంటల తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని తెలిపారు. ప్రతీ ఒక్కరు పరీక్షకు కావాల్సిన పెన్నులు,పెన్సిల్, ప్యాడ్ ఎవరివి వారే తెచ్చుకోవాలి, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా అల్పాహారం తిని రావాలని పరీక్ష సమయం 3 గంటలు అయిన తర్వాతనే పరీక్ష కేంద్రం నుండి బైటికి పంపడం జరుగుతుందని సూచించారు.

పేదకుటుంబాలకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం అమీనాపురం గ్రామం హన్మంత్ నగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చీపిరి సుభద్ర (భర్త మల్లయ్య),గత రెండు నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా వీరి కుటుంబాన్ని సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని 50కేజీల బియ్యాన్ని అందించి, మెరుగైన చికిత్సకు సహాయం చేస్తామని ఆకుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. ఇలాంటి సేవ ధృక్పథంతో ముందుకు సాగటం అభినందించే విషయమని, సహాయం చేసేగుణం వేలమందిలో ఒక్కరు ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్య క్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్, ఎర్రంశెట్టి అశోక్, గుణగంటి అశోక్, నాగేళ్లి దాసు, కాలనీ వాసులు మహమ్మద్ పాషా, సురేష్, అశోక్, వెంకటేష్, మంగ్య, హరిసింగ్, శ్రీకాంత్, ఇమ్రాన్, సందీప్ పాల్గొన్నారు.

గంగమ్మ జాతరలో టీపీసీసీ కార్యదర్శి అశోక్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెల్లి గూడెం గ్రామంలో సోమవారం జరుగుతున్న గంగమ్మ జాతరలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పాల్గొన్నారు. జాతరకు వచ్చిన ప్రతి ఒక్కరికి అభివాదం తెలుపుతూ జాతర శుభాకాంక్షలు తెలిపారు. తల్లి చల్లని దయ వల్ల ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మళ్లీ జాతరకు అందరము సంతోషంతో మళ్లీ కలవాలని అంతవరకు సెలవని తల్లి వద్ద దీవెన తీసుకుని వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పాలడుగు వెంకటకష్ణ, సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి, కట్ల జనార్ధన్ రెడ్డి, బొల్లు కుమార్, కందుల అశోక్, బిజ్జ కృష్ణ స్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీనాగులమ్మను దర్శించుకున్న జెడ్పీ చైర్మన్



నవతెలంగాణ-మంగపేట

శ్రీనాగులమ్మ దేవతను జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ సోమవారం సాయంత్రం దర్శించుకున్నారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆలయానికి వచ్చిన జగదీశ్‌కు ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ బాడిశ రామకష్ణస్వామీజీ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, వడ్డెలె, పూజారులు ఆదివాసీ గిరిజన సాంప్రదాయంతో స్వాగతం పలికారు. ఆలయంలో నాగదేవతకు ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్ ప్రాంగణంలోని ఉప ఆలయాలు దేవతలను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన శ్రీనాగులమ్మ మహా జాతర మరో నాగోభాను తలపించినట్లు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు గోవింద్ నాయక్, శ్రీధర్ వర్మ, రమణయ్య, ప్రవీణ్ కుమార్, యడ్లపెల్లి నర్సింహారావు, పోలిన హరి బాబు, బండ్ల మధుప్రసాద్, చిట్టిమల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుడి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలం చెందిన కొంగరి బాబు అనే గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందిన కార్మికుడికి ప్రభుత్వం బాధ్యత వహించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు బిజెపి జిల్లా నాయకులు మల్లాని పాపారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునిగేలవేడు గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆరు నెలలుగా వేతనం రాకపోవడంతో కుటుంబం గడవటం కష్టంగా ఉన్నదని పిల్లల అరణ్య రోదన చూడలేక ఆకలి బాధలకు తట్టుకోలేక గ్రామపంచాయతీ కార్మికునికి వేతనం రాకపోవడంతో కుటుంబం గడవక మొత్తం గొడవలు వచ్చి బార్య పిల్లలు ఇల్లు వదిలి వెళ్లడంతో మనస్తాపానికి గురై ఇబ్బందులను ఎదు ర్కొన్నారని అన్నారు. వీరి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరసనగా గ్రామపంచాయతీలోనే ఆత్మహత్య చేసుకోవడం వలన ఆ కుటుంబం వీధిన పడ్డదని ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేసి చనిపోయిన కార్మికునికి 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వేతనాలు పెండింగ్లో ఉండటం వలన అనేకమంది కార్మికులు చావులకు కారకులు అవుతారని ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు వెంటనే విడుదల చేయాలని కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భూక్య బిక్షపతి, బోడ మంగ్య, మచ్చ వెంకన్న, గ్రామపంచా యతీ కార్మికులు కొలిపాక ఉప్పలయ్య, ఇసంపెల్లి చంద్రయ్య, వాల్యా, ఉపేంద్ర పరుశురాం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా మృతికి కారణమైన వ్యక్తులు అరెస్ట్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహిళా మృతికి కారమైన వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై గంద్రతి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. పన్యానాయక్ తండాకి చెందిన గుగులోత్ సునీత, భర్త 8 సంవత్సరాల క్రితం చనిపోగా తన పాపని చదివించుకుంటా అత్త మామల దగ్గరే ఉంటూ వారి భర్త తరుపున వచ్చిన భూమిలో వ్యవసాయం చేసుకుంటా జీవిస్తుంది. భర్త చనిపోయిన ఆస్తి కోసమే మా దగ్గర ఉంటుంది, ఈమె చస్తే మా ఆస్తులు మాకు ఉంటాయి అని, మేం చెప్పిన వాళ్ళకే మీ అమ్మాయిని ఇచ్చి పెళ్లి చేయాలనీ అని వేధింపులకు గురిచేస్తుండటంతో ఈ క్రమంలో తేదీ 19/2/23 రోజున మృతురాలు ఇంటినుండి నాంచారి మడురు శివారులోని తన వరి పొలం దగ్గర బలన్మరణం పొందగా కేసు విచారణ అనంతరం గుగులోత్ సునీత మృతికి కారణమైన పన్యానాయక్ తండాకి చెందిన జాటోత్ స్వామి, జాటోత్ ముత్యాల్లీ, జాటోత్ రమేష్, జాటోత్ సింధు,జాటోత్ లలిత అనే వ్యక్తులను అరెస్ట్ చేసి జైలుకీ పంపించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

పేద ప్రజలకు తమ వంతు సాయం ఎప్పటికీ ఉంటుంది



నవతెలంగాణ-ములుగు

పేద రైతుల జీవితాలలో వెలుగులు నింపడం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన తన తండ్రి యండి సర్వర్ జీవితం తనకు ఆదర్శమని, ఆయన ఆశయం కోసం పని చేస్తానని సర్వర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ములుగు, భుపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. సోమవారం ప్రజా సంఘాల నాయకుడు, కామ్రేడ్ యండి సర్వర్ 73వ జయంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామం ములుగు మండలం రామచంద్రపురంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూల మాలలతో నివాళులర్పించారు. అనంతరం గ్రామస్థులకు పండ్లు పంపిణీ చేశారు. తస్లీమా మాట్లాడుతూ అణగారిన వర్గాల, పీడిత ప్రజల విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి తన తండ్రి సర్వర్ తనకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అకినేపల్లిమల్లారంలో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 13 లక్షలతో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయాన్ని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగ కాంతారావు సోమవారం ప్రారంభించారు. అనంతరం ట్రస్టు చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ అకినేపల్లిమల్లారం,టి.కొత్తగూడెం జంట గ్రామాలలో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు గ్రామంలో చేస్తున్న అభివృద్ధి అభినందనీయమన్నారు. వినయ్ కుమార్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఇప్పటికే గ్రామంలో 30 లక్షలతో వైకుంఠధామం, 13 లక్షల వ్యయంతో అభయాంజనేయ స్వామి ఆలయం, లక్ష రూపాయలతో శీతల శవపేటికను గ్రాపంచాయతీకి అప్పగించడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి విజయభాస్కర్ రెడ్డి కుటుంబం ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో రేగా కాంతారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశి వరెడ్డి, పినపాక జెడ్పిటిసి దాట్ల సుభద్రాదేవి, వాసు, అశ్వాపురం జెడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ, గోపిరెడ్డి, పినపాక ఆత్మ చైర్మన్ పొనుగోటి భద్రయ్య పినపాక సహకార సంఘం అధ్యక్షుడు ముదునూరి రవిశేఖర్ వర్మ పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ, సీనియర్ నాయకులు కోలేటి భవానిశంకర్, కంది సుబ్బారెడ్డి, ప్ర ముఖ వ్యాపారులు మైత్రి వెంకటరెడ్డి, బజాజ్ నరసింహారావు, గాదంశెట్టి సుబ్ర హ్మణ్యం, పచ్చిపులుసు నరేష్, కన్నెగంటి దుర్గాప్రసాద్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజమల్ల సుకుమార్, బీజేవైఎం నేత గాలి వేణు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కంటి చూపు సమస్యతో బాధపడొద్దు : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కంటి చూపు సమస్యతో బాధపడొద్దని,కంటి వెలుగు రెండో విడుతలో వంద రోజుల్లో కోటిన్నర మందికి కంటి పరీక్షలు చేసేందుకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, సర్పంచ్ బొట్టు మానసనరేందర్, వైద్యశాఖా అధికారులతో కలిసి ప్రారంభించారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్,ఆరోగ్య తెలంగాణలో భాగంగా కంటి వెలుగును తెచ్చినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గుజ్జరి రాజు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆకుల కుమార్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఉప సర్పంచ్ బత్తిని శ్రీను, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, ఏఎంసి డైరెక్టర్లు శ్యాం, రంగు హరీష్, రాజన్ బాబు, సంపత్ రాజ్, జీడి ఆనందం, పంచాయితీ కార్యదర్శి నర్సింహచారి, వైద్యులు మౌనిక, రాజమౌళి, హెచ్ఈఓ బుచ్చిరెడ్డి, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

మిర్చి మార్కెట్‌లో రైతులపై ఆంక్షలు ఎత్తివేయాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు రైతు సంఘాల తరపున మెమోరాండం అందజేశారు. సోమవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మిర్చి రైతులపై ఆంక్షలు ఎత్తి వేయాలని రైతు సంఘం నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి, శాగంటి శ్రీనివాస్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం మిర్చి మార్కెట్ ప్రారంభ సమయంలో వ్యాపారులు, రైతుల మధ్య కొన్ని ఒప్పందాల ప్రకారం వ్యాపారులు ఖరీదు చేసిన మిర్చికి నూటికి మూడు రూపాయల చొప్పున నగదు ఇచ్చినందున కమిషన్ ఇచ్చుటకు అంగీకరించారు. అది రెండు సంవత్సరాల కాలపరిమితి వరకు మాత్రమేనని పొందుపరచడం జరిగింది. ఒక మిర్చి బస్తాలో వచ్చిన తూకం 500 గ్రాముల వరకు లెక్క తీసుకొని 100 గ్రాముల నుండి 500 గ్రామంలోకి వచ్చిన వెయిట్‌ను లెక్కలోకి తీసుకొనబడలేదు. మిర్చి బార్దాన్ ఖరీదు లేకుండా బస్తాకు ఒక కేజీ తీయుటకు అంగీకరించినది. అట్టి ఒప్పంద ప్రకారం రైతులు వ్యాపారుల మధ్య లావాదేవులు కొనసాగినవి కానీ రెండు సంవత్సరాల ఒప్పందం పూర్తయినందున పైన పేర్కొన్న రైతుల సమస్యలపై ఖరీదు చేసిన తూకాలపై సగటు కమిషన్ లేకుండా ఇవ్వాలని 100 గ్రాములతో సహా లెక్కించాలని గన్ని బ్యాగు ఖరీదు 50 రూపాయల చొప్పున చెల్లించాలని మార్కెట్ కార్యదర్శి లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు అభ్యుదయ రైతు సంఘం నాయకులు, జై కిసాన్ రైతు సంఘం నాయకులు, తెలంగాణ రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి : ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-మహబూబాబాద్

బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార స్వీకరించారు. ఆయా ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.అంతే కాకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టప్రకారం పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించడానికి అందుబాటులో ఉంటానని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు

మొక్కజొన్న కంకి అగ్గికి ఆహుతి



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్టేవాడ గ్రామ పంచాయతీ అత్యంత మారుమూల ఏజెన్సీ గ్రామమైన దొరవారి తిమ్మాపూర్‌లో పెనుక నర్సింగరావుకు చెందిన చేతికి వచ్చిన మొక్కజొన్న కంకి అగ్గికి ఆహుతి అయిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం నర్సింగరావుకు చెందిన మొక్కజొన్న కంకి చేను నుండి విరుసుకొచ్చి గ్రామ శివారులో నిలువ ఉంచగా వేసవిలో అడవిలో కాలుతున్న క్రమంలో మొక్కజొన్న రెండు ఎకరాలకు సంబంధించిన మొక్కజొన్న పూర్తిగా దగ్ధమైనట్లు గిరిజనులు తెలిపారు. సుమారుగా రెండు లక్షల నష్టం వాటిల్లినట్లు రైతు నర్సింగరావు తెలిపారు. ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-ములుగు

ములుగు ఎంపిడివో కార్యాలయంలో 82 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలు పేదవాడికి అందాలని అనేదే ముఖ్యం, ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తల్లీ తండ్రులు ఆడ పిల్లలకు 18 యేండ్లు దాటిన తరువాతనే వివాహం చేయాలని, ఆడ పిల్లల పెళ్ళిల్లు మనకు భారం అనుకోకుండా మన భాధ్యత అనే విధంగా మంచి చదువులు చదివించి పెళ్ళిల్లు చేయాలని సీతక్క లబ్దిదారులను ఉద్దేశించి అన్నారు.


జామా మసీదు అధ్యక్షుడుగా అబ్దుల్ ఖదీర్ ఎన్నిక

నవతెలంగాణ-గార్ల

జామా మసీద్ అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ ఖదీర్,ప్రధాన కార్యదర్శిగా షేక్ మౌలానాలను ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జామా మసీద్ ముస్లిం పెద్దలు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రహీం,సహాయ కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగా మహమ్మద్ హకీం, సహాయ కోశాధికారిగా సయ్యద్ మీరా పఠాన్, కార్యవర్గ సభ్యులుగా జిలాని, అబ్జల్, యాకుబ్ పాష, హుస్సేన్ బేగ్, యాకుబ్ పాషా, ఇజాజ్ షారుక్, యాకోబ్, మన్సూర్ అలీ, పాషా, నయింమ్ పాషా, మహమ్మద్ మునీర్, మదార్, మౌలానా,హైమద్, ఇమ్రాన్, సలహాదారులుగా షఫీయోద్దీన్, ఖదీర్ బాబా, యాకుబ్ జానీ,షేక్ బుడాన్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మసీద్ అభివృద్ధి కొరకు కమిటీ సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.







రూరల్ సీఐగా రమేష్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మర్యాదాపూర్వకంగా కలిశారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహబూబాబాద్ రూరల్, కేసముద్రం, కొరివి పోలీస్ స్టేషన్లు ఉంటాయి. ఈ సందర్భంగా వాటి పరిధిలో గల కేసుల వివరాలు చర్చించారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ సోమవారం వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ ఆయన మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రంగాపురంలో తీరని లోటని ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ వెన్ను దండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమారపు ఐలయ్య కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాహుల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మునిగ్రామంలోని దేవాలయానికి ఎదురుగా భూమి పూజ నిర్వహించడం జరిగిందని ఆ గ్రామ సర్పంచ్ చీకటి ప్రవీణ్ గౌడ్, ఎంపీటీసీ కదిర జగన్ గౌడ్ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల చైర్మన్ తాళ్ల అనిల్ మాజీ సర్పంచ్ దర్శన బిక్షపతి మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఈసంపల్లి సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో ప్రపంచ మేధావి ప్రపంచం నడిచే విధంగా అన్ని వర్గాల అభివృద్ధి చెందే విధంగా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నామాల మహేష్, ప్రభుత్వ పాఠశాల స్కూల్ మాజీ చైర్మెన్ చిన్నాల కట్టమల్లు,పెరక రాము బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కారుపోతుల చంద్రమౌళి, నేతాజీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయిలి గంగాధర్, రాయిలీ శేకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిక్షం మాజీ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి మాజీ చైర్మన్ కాలేర ఆది చందు,శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ హెచ్ఎం కాలేరు శ్రీనివాస్,సంపత్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, పర్శారాములు, దేవేందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. బుధవారం రామచంద్రు తండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ జాటోత్ చిలుకమ్మ హేమనితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వ రహిత సమాజానికి కంటి వెలుగు కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఇతర ఏ రాష్ట్రాలు అమలు చేయని సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అంధత్వ నివారణ ప్రభుత్వ ధ్యేయమని ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వమే ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేసి, అద్దాల పంపిణీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ జాటోత్ అమల సక్రు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దస్రు నాయక్, వార్డు సభ్యులు పానుగోత్ రఘులాల్, జాటోత్ శ్రీలత, వైద్యులు హరికష్ణ, మహేష్, ఆనంద్, ఏఎన్ఎం హరిత, ఆశవర్కర్లు కవిత, సునీత, శోభ, మంజుల, అంగన్వాడీ టీచర్ మమత, గ్రామ నాయకులు రెడ్డి, ప్రదీప్, దేవా, దశరథ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

నవతెలంగాణ-కొత్తగూడ



చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిద్ధబోయిన రామలక్ష్మి అన్నారు.సోమవారం దుర్గారం గ్రామంలో మానుకోట మహిళా శిశు మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.అనంతరం చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలు చిన్నారుల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. పూర్వీకులు అందించిన చిరుధాన్యాలను తిరిగి మనం వినియోగించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలని చెప్పారు. చిరుధాన్యాలు అనేక పోషక విలువలు కలిగి ఉన్నాయన్నారు. ప్రస్తుత జీవన విధానంలో చిరు ధాన్యాలను ప్రతిరోజు ఆహారంగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పంటలుగా కూడా సాగు చేయవచ్చని చెప్పారు. అనంతరం చిరు ధాన్యాలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్, టీబి కోఆర్డినేటర్ వెంకట్, ఏఎన్ఎం సుబ్రమణ్యం,అంగన్వాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే సహించం



నవతెలంగాణ-నెల్లికుదురు

ఆకేరు వాగుల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని నెల్లికుదురు ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి శివారు ఆకేరు వాగులో నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రానా ప్రతాప్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఎక్కడ నుండైనా అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా నిర్వహించినట్లయితే ట్రాక్టర్ సీజ్ చేస్తామని ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. భూక్య పవన్, గ్రామం దుబ్బ తండా, పెద్ద ముప్పారం దంతాలపల్లి మండలం, గుగులోతు నరేష్ రూప్లాతండా, దాసరి ప్రకాష్ గ్రామం. చిన్న నాగారం, నూతన ఇనుగుర్తి మండలం వీరు అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.

మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కోలా మధుకర్ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించినట్లు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న తెలిపారు. మండల కేంద్రంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. వార్డు సభ్యులు పులి శ్రీనివాస్, బత్తిని అనిత, మల్లయ్య సహకారంతో మృతి చెందిన కుటుంబ సభ్యులకు కార్యకర్తలతో కలిసి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ కన్వీనర్ రత్నపురం యాకయ్య, కిసాన్ మండల ఉపాధ్యక్షులు గూగులోతు కిషన్ నాయక్, వరిపెల్లి యాకయ్య పాల్గొన్నారు.

పల్లగుట్ట సర్పంచ్ మానసకు పతివియోగం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామ సర్పంచ్ బొట్టు మానస భర్త నరేందర్ (32) సోమవారం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు.ఆయన మృతి పట్ల స్థానికులు, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావుతో పాటుగా పలువురు నాయకులు, సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

గీత పనివారల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

నూతన హంగులతో గీతాపనివారల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించినట్లు స్థానిక ఎస్సై రాణా ప్రతాప్ గీత పని వాళ్ళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకన్న ఆవిష్కరించినట్లు తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర గీతాపనివారల సంఘం జిల్లా క్యాలెండర్‌ను ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకటేశ్వర్లు గౌడ్‌తో కలిసి ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లింగారెడ్డి, ఏఎస్ఐ కందునూరి వెంకన్న గౌడ్, గౌడ సంఘం బాధ్యులు బుర్ర శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11వేల గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం అన్నారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ధర్నాకు ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అధ్యక్షతవహించగా సూర్య ప్రసంగిస్తూ మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దుచేసి వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. 11వ పీఆర్సి నివేదిక ప్రకారం జీవో నెంబర్ 60 ఇచ్చారని అందులో భాగంగా ప్రతి కార్మికుడికి జీవో నెంబర్ 60ని వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్స్‌పై సవతి తల్లి ప్రేమను చూపుతుందని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేయనున్నామని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల, ఎమ్మెల్యేల, ఎంపీల, ప్రజాప్రతినిధుల జీతాలు మాత్రం క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులపై సవతి తల్లి ప్రేమను చూపుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలను విడుదల చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ డిపిఓ లు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాక సహాయ కార్యదర్శి కే భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు మల్లేష్ కృష్ణ బిక్కు జిల్లా ప్రధాన కార్యదర్శి పైన యాకయ్య పలు మండలాల నుండి గ్రామపంచాయతీ కార్మికుల అత్యధిక సంఘాల హాజరయ్యారు.

ఎన్ఎంఎంఎస్‌లో మెరిసిన పెద్దవంగర విద్యార్థులు

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకమైన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్స్ (ఎన్ఎంఎంఎస్) కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్రోజు విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు హాజరుకాగా 8 మంది ఎంపిక కావడం సంతోషకరంగా ఉందన్నారు. కాగా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో మహబూబాబాద్ మోడల్ పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, రెండో స్థానంలో పెద్దవంగర ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు గణేష్, సిద్ధు, అప్సర్, హేమంత్, చక్రిత, అజయ్ కుమార్, నందిని, మేఘన మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు నాలుగేళ్ల పాటు ప్రతి సంవత్సరం ప్రభుత్వం నుంచి రూ.12వేలు అందనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, వెంకన్న, విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, యాకన్న, హైమ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్

నవతెలంగాణ-జనగామ

మార్చి 15 నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, సోమవారం నాడు, జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏబీవీ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించబోయే కేంద్రాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాస్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుండి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 18 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయా సెంటర్లలో విద్యార్థులకు కావలసిన వసతులు త్రాగునీరు, టాయిలెట్స్, టేబుల్స్, విద్యుత్, తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు, ప్రతి సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్లను ఇప్పటికే తెలియపరచడం జరిగిందని అన్నారు. విద్యార్థులు మనోధైర్యంగా పరీక్షలు రాసేందుకు వారికి గైడెన్స్ ఇచ్చేందుకు టెలీ మానస్ అనే టోల్ ఫ్రీ నెంబర్ 14416ను ఏర్పాటు చేసినట్లు ఈ నెంబరుకు కాల్ చేసి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయొచ్చని అన్నారు. ఇంకా హాల్ టికెట్ అందని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకావాలన్నారు.పరీక్షలు నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని సిట్టింగ్, ఫ్లయింగ్, స్క్వాడ్స్ నియమించామని ప్రభుత్వ నియమనిబంధన ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలు నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.

రెండు రూపాయలకే మినరల్ వాటర్ అందించాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రజలకు రెండు రూపాయలకే క్యాన్ మినరల్ వాటర్ అందించాలని డివైఎఫ్ఐ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు బి.సంజీవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పసర గ్రామపంచాయతీ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంజీవ మాట్లాడుతూ ప్రైవేటు వ్యాపారులు 15 లీటర్ల త్రాగునీటి క్యానుకు 15 నుండి 20 రూపాయలు తీసుకుంటున్నారని మినరల్స్ లేకపోగా పరిమితికి మించి కెమికల్స్ కలపడం వల్ల మోకాళ్ల నొప్పులు, జలుబు, దగ్గు, నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని మూత్రపిండాలపై ప్రభావం పడుతుందని పలువురు వినియోగదారులు వాపోతున్నారని అన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి స్వచ్ఛమైన మినరల్ వాటర్‌ను రెండు రూపాయలకే చొప్పున గతంలో మాదిరిగానే అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ కమిటీ నాయకులు పిట్టల అరుణ్ సరిపల్లి జీవన్, మాదాస్ శ్రావణ్, కాట రాజేష్, మణికంఠ చారి, కందుల శ్రావణ్, ఉదయ్ జిమ్మజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సోమ మృతి బాధాకరం : గోవిందు నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



బానోతు సోమ మృతి అత్యంత బాధాకరమని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని లక్నవరం పంచాయితీ దుంపలగూడెం గ్రామంలో టిఆర్ఎస్ యువ నాయకుడు బాలకృష్ణ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా బానోత్‌సోమ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం గోవింద నాయక్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సాయికుమార్‌తో కలిసి సోమ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం గోవింద నాయక్ మాట్లాడుతూ ఎంతో సౌమ్యుడు సోమ మృతి తీరని లోటని, సోమ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాయి కుమార్, వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న లక్ష్మ రెడ్డి, సర్పంచ్ వాణి రాజు,మండల అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి అజ్మీరా సురేష్, లకావత్ నరసింహ నాయక్, రైతు కమిటీ సమన్వయ కర్త పన్నాల శ్రీరాం రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బండి రాజా శేకర్, రాజు, వెంకట్, వెంకట స్వామి, మోతి, జూమ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.

ఇందిరానగర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని ఇందిరానగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులుగా తమ అనుభవాలను పంచుకున్నారు. ఇందులో భాగంగా హెచ్ఎంగా టి.ధనరామ్, ఉపాధ్యాయులుగా సిహెచ్.స్వాతి, వరుణ్, రిషి, రేవంత్, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ఇందిరానగర్ హెచ్ఎం ఆగబోయిన లక్ష్మయ్య, ఉపాధ్యాయులు కీర్తిమంతరావు శాలిని స్వప్న దేవి వరప్రసాద్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ప్రారంభించిన పాదయాత్ర 10వ రోజుల్లో భాగంగా మండలంలోని కాటాపూర్ గ్రామానికి చేరుకున్నారు. వీరికి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నాయకులు లంజపెల్లి ఆది, దామర స్వామి, పుల్లూరు చిన్న కరుణాకర్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ సామాజిక ప్రజలు పెద్ద ఎత్తున ఘనంగా మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత సుమారు 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని అయినప్పటికీ ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 100 రోజులైనా వర్గీకరణ చేసి పెడతామని మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 8 సంవత్సరాలు గడుపుతున్న వర్గీకరణ కోసం ఒక్క మాట కూడా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం గుర్తించి జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఢిల్లీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యారంగంలో,ప్రభుత్వ ఉద్యోగాల్లో మాదిగజాతి తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు.బీజేపీ మీద జరుగబోయే యుద్ధానికి మాదిగలంతా సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. అందులో భాగంగా ఏప్రిల్ 4 న జరిగే ఛలో హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య, గూగిల సురేష్ మాదిగ, వాసంపల్లి నర్సింగరావు మాదిగ, పాదయాత్ర బంద నాయకులు వాసంపల్లి సతీష్, ఈశ్వర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కటుంబానికి శ్రీరామకృష్ణ ట్రస్టు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేటకు చెందిన మునిగెల వినయ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్, సభ్యులు సోమవారం పరామర్శించి దశదినకర్మ ఖర్చులకు 5 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్ బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ వినయ్ తమ ట్రస్టు సభ్యుడుగా చురుకైన పాత్ర పోశించాడని ఆయన మరణం తమకు తీరనలోటన్నారు. వినయం కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం రాజుపేటలోని ఎస్సీ కాలనీకి చెందిన నవ్య శ్రీ పుష్పలంకరణ వేడుకలో యువతిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బాడిశ నవీన్, బాడిశ ఆది, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, కొమరం నితిన్, మంచర్ల వంశీ, బట్ట సందీప్, గుండారపు రమేష్, మాటూరు సాయి, జంగం ఆదిత్య, కర్రి వెంకట్, గంగెర్ల వంశీ, గంగెర్ల సిద్ధు, కర్రీ శ్రీను, వెంకటేష్, మైప శ్రీను, కట్ట తేజ, కర్రి చందు, కాపుల నవీన్, జోగారావు, శ్యాంబాబు, రామ్మోహన్లు పాల్గొన్నారు

బీజేపీని గద్దె దించాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మంగపేట



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగతోనే సాధ్యమని రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ అన్నారు. ఆదివారం రాత్రి మాదిగల సంగ్రామ పాదయాత్ర ఎనిమిదవ రోజు మండలంలోని కమలాపురం, మంగపేటలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల సమయంలో ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని మాయ మాటలు చెప్పి దళితుల ఓట్లతో గెలిచారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం దళితులకు రావాల్సిన హక్కులు వచ్చే వరకు ఎమ్మార్పీఎస్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ జిల్లా ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మంగపేట మండల ఇన్చార్జి గుగ్గిళ్ల సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కన్నాయిగూడెం మండల ఇన్చార్జి వాసంపల్లి నరసింహారావు మాదిగ, వాసంపల్లి సతీష్ మాదిగ, వాసంపల్లి విజయ్ మాదిగ, వాసంపల్లి ఈశ్వర్ మాదిగ, చిలువేరు రమేష్ మాదిగలు పాల్గొన్నారు.

మాయింటి మహాలక్ష్మి వచ్చింది...

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



ఆడపిల్ల పుట్టింది అనగానే సభ్యసమాజం ముక్కున వేలివేసుకునే రోజుల్లో మా యింటి మహలక్ష్మి అని పూల పైన అడుగులు వేస్తూ నడిపించిన నాన్నమ్మ పోటకంటి భద్రకాళి-పోడకంటి శ్రీనివాస్ తాతకు ఆనందాలకు అవదులు లేవు.కేసముద్రం మండలంలోని తాళ్ళపూసపల్లి గ్రామంలో మా ఇంటికి మహలక్ష్మి వస్తుందని మనువ రాలిగా వారి ఇంటిలోకి అడుగుపెట్టింది. మా ఇంటి మహలక్ష్మి, సాయి కిరణ్ - సంహిత దంపతులకు మొదటి సంతానం.

మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని వనపర్తి శివారు మ్రితండా చెందిన ఆంగోత్ భాస్కర్ సోమవారం పురుగుల మందు తాగి నురగలు కక్కుతూ వనపర్తి శివారులో మతి చెంది ఉన్నాడని సమాచారం మేరకు వాళ్ల నాన్న సురేష్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. తన ప్రేయసి హైదరాబాద్ లో ఉదయం ఆత్మహత్య ప్రయత్నం చేసిందని తెలిసి భాస్కర్ మనస్తాపం గురై ఆత్మహత్య చేసుకున్నాడని వాళ్ళ తండ్రి తెలిపారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్‌కు మండలంలోని గూడూరు (జె) ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనపరిచి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు జె ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎం. సుధాకర్, ఎన్. శ్రీజ, కె. నితిన్ చారి, బి. గణేష్‌లు డిసెంబర్ లో జరిగిన ఎన్ఎంఎంఎస్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఎన్.ఎం.ఎం.ఎస్‌కు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు 4 సంవత్సరాల పాటు సంవత్సరానికి 12000 కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఎన్.ఎం.ఎం.ఎస్‌లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల, ఫాతిమా, రమేష్ బాబు, దయాకర్ రెడ్డి,మధుకర్, శ్రీనివాసరావు, రవీందర్, సరళ రాణి, లలితా కుమారి, మాధవి, యాకయ్య, అనిత, రవీంద్ర ప్రసాద్, అనిల్, శ్రీనివాసరావు, అన్వేష్ కుమార్‌లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

గర్భిణీలు పౌష్టికాహారం పై దృష్టి సారించాలి

నవతెలంగాణ-గార్ల

గర్భిణీలకు, బాలింతలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకొని పోషకాహారం పై దృష్టి సారించాలని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఐసిడియస్ సూపర్ వైజర్ శారదలు అన్నారు.మండల కేంద్రంలోని మసీదు సెంటర్‌లో ఉన్న అంగనవాడీ కేంద్రంలో సోమవారం మానుకోట మహిళ శిశు మహోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు, తాజా పండ్లు, కూరగాయలు తీసుకుని క్రమం తప్పకుండా వ్యాక్సిన్‌లు తీసుకోవాలని అన్నారు. బాలింతలకు, గర్భిణిలకు వివిధ రకాలైన పోషకా విలువలతో కూడిన స్వీట్లు, పిండి పదార్థాలను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, అంగన్ వాడీ టిచర్ లు కష్ణ కుమారి,టి.పద్మ,శ్రీ లక్ష్మీ, సుజాత, ఎఎన్‌యంలు పద్మ పార్వతీ,చైల్డ్ లైన్ అధికారి రమేష్,అంగనవాడీ సిబ్బంది ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-గార్ల

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్య బారిన పడిన నిరుపేద కుటుంబాలకు సియం కేసీఆర్ ఆర్థిక సహాయం అందిస్తూ భరోసాగా నిలుస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన11 మంది లబ్ధిదారులకు మంజూరైన రెండు లక్షల 80 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కడియం వెంకన్న, ఊరుకొండ రవి, పల్లె బోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎంపీపీ

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఎంతో కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు హెల్పింగ్ హార్ట్ ఫౌండర్ బి రామకృష్ణ, ఆగ్రామ సర్పంచ్ వెలిశాల లక్ష్మీ దేవేంద్రరావు అన్నారు. మండలంలోని మేషరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో, నెల్లికుదురు ప్రభుత్వ పాఠశాలలో సుమారు 100 మందికి స్టడీ మెటీరియల్ స్నాక్స్‌ను మేచరాజు పల్లి కాంప్లెక్స్ హెచ్ఎం చాగంటి స్వామి చేతుల మీదుగా అందించారు. దుగ్గినేని రవిచంద్ర ప్రశాంతి గారి సహకారంతో వంద మంది విద్యార్థులు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారు.విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు వారు దాతలుగా ముందుకు వచ్చి అనేక పాఠశాలలో స్టడి మెటీరియల్ అందిస్తున్నారని వారికి రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకట రాజయ్య ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు నాగేందర్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఇనుగుర్తి పాఠశాలలో స్పోర్ట్స్ డే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇనుగుర్తి నందు స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి కేసముద్రం పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి మన గ్రామానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఇనుగుర్తి క్రీడలలో జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. క్రీడలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు కొట్టం చరణ్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగళి శ్రీనివాస్, తమ్మడపల్లి కుమార్, డాన్స్ మాస్టర్ కంచర్ల సందీప్, తమ్మడపల్లి పవన్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గోపి, యాదగిరి, బిక్షపతి, హరినాథ్,కుమారస్వామి, లక్ష్మీ,శిరీష,గౌతమ్,ప్రవీణ్,యాకుబ్ పాషా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై కేసు నమోదు చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై కేసునమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ ఆధ్వర్యంలో నకరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై ములుగు పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు.అనంతరం భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే లింగయ్య మాట్లాడుతూ బండి సంజయ్ భార్యని అదే విధంగా బిజెపి కార్యకర్తల ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ కార్యకర్తలు ముద్దు పెట్టుకుంటారని మాట్లాడడం యావత్ తెలంగాణ మహిళల లోకాన్ని కించపరిచే విధంగా మాట్లాడినందుకు నకిరికల్ ఎమ్మెల్యే లింగయ్యను వెంటనే అరెస్టు చేయాలని ములుగు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ములుగు నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం జిల్లా అధికార ప్రతినిధి దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, ములుగు మండల నాయకులు పెరబోయిన విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడవిలో మంటలను ఆర్పిన ఫారెస్ట్ బీట్ అధికారి శుభాష్

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఏజెన్సీ అడవుల్లో గత రెండు రోజుల నుండి మంటలు చెలరేగుతున్న మాట విధితమే. సోమవారం ఫారెస్ట్ బీట్‌ధికారి సుభాష్, వాచర్ విష్ణుతో కలిసి తాడ్వాయి టూ కాటాపూర్ బీరెల్లి బయ్యారం రోడ్డు పొడవునా ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులు సహజ సంపదాన్ని మనందరి సంపదని దీన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అడవుల తరుగుదలకు, నాశనం చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనుమతులు తప్పకుండా తీసుకోవాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

వెంచర్స్ యజమానులు డిటిసిపి ఆన్లైన్ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా తిరుపతి ఆదేశించారు.వెంకటాపూర్ మండలంలోని, మండల పరిషత్ కార్యాలయంలో లేఔట్ పైన సమీక్షా సమావేశం అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ) ఇలా త్రిపాఠి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేఔట్ పర్మిషన్ ఏ విధంగా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలి, ఏఏ పత్రాలు, ఇంజనీరింగ్ స్పెసిఫికేషన్స్ పాటించాలి, డెవలప్మెంట్ ల్యాండ్ ఎంత వాడాలి సంబంధించిన ప్లాట్స్‌లో రోడ్డు, డ్రైనేజ్ వంటి వసతులు కల్పించడానికి వివరించి సమావేశానికి విచ్చేసిన స్పార్క్ డెవెలపర్స్ యొక్క వెంచర్ సందర్శించి లోపాలు సరిచూసుకుని డిటిసిపి ఆన్లైన్ అనుమతి పొడవలసిందిగా ఆదేశించారు. లేఔట్ ప్రదేశంలో ఒక సైన్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ మమత, రియల్ ఎస్టేట్ ఏజెన్సీస్ ఓనర్స్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగులోతు రాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులే రాబోయే తరానికి పునాదులని పట్టుదలతో చదివి వివిధ రంగాలలో రాణించాలన్నారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులు ఒకరోజు బోధించడంతో నిత్యం ఉపాధ్యాయులు విద్యాబోధన ఎలా చేస్తున్నారో అర్థం చేసుకొని వివిధ తరగతుల విద్యార్థులకు విద్యాబోధన చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు జనగాం భాను, మహమ్మద్ సర్వర్, అహ్మద్, స్వీపర్ చంద్రయ్య, లక్ష్మీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులుగా తమ అనుభవాలను పంచుకున్నారు. ఇందులో భాగంగా డిఇఓగా బి.పావణి, ఎంఇఓగా డి.అనుషా, ప్రధానోపాధ్యాయునిగా ఆర్.కిరణ్, అటెండర్, ఉపాధ్యాయులుగా విద్యార్థులే వ్యవహరించారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం ఎండి జాఫర్ అలీ, పిడి మదన్మోహన్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





శివాలయానికి మైక్ సెట్ బహూకరణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సీతంపేటకు చెందిన హెచ్ డీఎఫ్‌సీ బ్యాంకు అధికారి పొన్నోజు శివప్రసాద్ తన తండ్రి వెంకట్రాజం జ్ఞాపకార్థం 5వ వర్ధంతి సందర్భంగా హసన్‌పర్తి శివాలయానికి మైక్ సెట్‌ను బహూకరించారు. అనంతరం భీమారం లార్డ్‌వృద్ధాశ్రమంలో అన్నదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శివాలయం పూజారీ ఉప్పుల రమేష్ దాత శివప్రసాద్‌ని ఆశీర్వదించి అభినందించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు ఉన్నతలక్ష్యాలను ఎంచుకోవాలని నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని స్థానిక మోడల్ స్కూల్ లో సోమవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు.విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకుని తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని, ఉన్న వూరు కన్నతల్లి గా భావించి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి - సోమేశ్వర రావు, ఎంపిటిసి మాడుగుల రాజు, నోడల్ అధికారి లింగారెడ్డి,ఎస్ ఎం సి చైర్మన్ చైర్మన్ మాలోతు వీరన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాభావంకు ఎన్‌సీసీ పెట్టింది పేరు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి మహిళా కళాశాల నుండి 8వ బెటాలి యన్ నిర్వహిస్తున్న ఫైరింగ్ శిక్షణలో కళాశాల ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 8వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రాజేష్ కౌశిక్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ నాలుగవ బెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ నెల 13,14,15 తేదీల్లో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా కల్నల్ రాజేష్ కౌశిక్ మాట్లాడుతూ జాతీయ యువ సైనిక దళం (ఎన్సిసి) క్రమశిక్షణ, సమైక్య తకు, సేవా భావాలకు పెట్టింది పేరుగా చెప్పవచ్చు అన్నారు ఎన్సిసి యువ తలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించడానికి ఒక వారధిగా ఉపయోగపడు తుంది. అని తెలిపినాడు. ఫైరింగ్ ప్రాక్టీస్ కొరకు పలు కాలేజీల నుండి 53 మంది మహిళా క్యాడెట్లు పాల్గొన్నారు. ఇందులో పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల నుండి 18 మంది ఎన్‌సీసీ మహిళా క్యాడెట్లు పాల్గొనగా అందులో 9 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సంవత్సరం నుండి కళాశా లలో ఎన్‌సీసీ ప్రారంభమైనప్పటికీ మహిళా క్యాడెట్లు మంచి నైపుణ్యాన్ని చూపిస్తున్నారని తెలియజేసినాడు. ఈ కార్యక్రమంలో జె సి ఓ సుబేదార్ మేజర్ సీఎం దాప,జిసిఐ అయినా సుజితా దేవి, శోభన తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి కౌన్సిలర్ పరామర్శ

నవతెలంగాణ-పరకాల

పట్టణ పరిధిలోని 21వ వార్డుకు చెందిన సురేష్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై చికి త్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని వార్డు కౌ న్సి లర్ ఆర్పీ జయంతి లాల్ సోమవారం ఇంటికి వెళ్లి ప రామర్శించారు .ఈ సందర్భంగా ప్రమాదానికి గురైనకారణాలను తెలుసుకొని ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తామని చెప్పుతూ బియ్యం నిత్యవసర సరు కులను అందజేశారు .ఈ కార్యక్రమంలో నాయకులు నరసింగం, సాయికృష్ణలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి బాలికల కరాటే పోటీలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో జిల్లాస్థాయి బాలికల కరాటే పోటీలను కరాటే మాస్టర్ పివిజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా 200 మంది బాలికలు పోటీలలో పాల్గొన్నారు. కరాటే డూ ఇండియా హంబు సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలికల కరెంటు పోటీలను నిర్వహించగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్యాషీ రచ్చ శ్రీనుబాబు బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ జపాన్, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, ఎస్సై సురేష్ హాజరై కరాటే పోటీలను ప్రారంభించారు. న్యాయ నిర్ణయితలుగా షిహన్ రచ్చ భవాని చంద్ బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ వ్యవహరించి గెలుపొందిన బాలికలకు బంగారు, వెండి, కాశ్య పథకాలను అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని, ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్క అమ్మాయి కరాటే నేర్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారం, ఎంపీటీసీ జన్ను జయరావు, గందె శ్రీనివాస్ గుప్తా, దామ సాంబయ్య, వార్డు సభ్యుడు మహేందర్, మొగిలి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఆర్ చిత్రం బృందానికి అభినందన



నవతెలంగాణ-కాజీపేట

త్రిబుల్‌ఆర్ చిత్రంలోనినాటు నాటు పాటకి ఆస్కార్ అవార్డుకు ఎంపికై చిత్ర బృందం అవార్డు అందుకున్నందుకుగాను కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు వినూత్న రీతిలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు త్రిబుల్ ఆర్ సినిమా లోని నాటు నాటు పాటకి ఆస్కార్ అవార్డు దక్కిన సందర్భం ట్రిపుల్ ఆర్ ఆకారంలో విద్యార్థులు నిలబడి అభినందనలు తెలియజేసారు. తెలుగు సినిమా ఆస్కార్ అవార్డు సాధించడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడు మృతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఎల్లయ్య గూడెం గ్రామానికి చెందిన అరకాల రాజు (32) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడికి తల్లిదండ్రులు లేకపోవడంతో గత 10 ఏళ్లుగా గ్రామపంచాయతీపారిశుధ్య కార్మికుడిగా పని చేసుకుంటూ జీవనం గడిపేవారు ఉన్నారు.

మహిళలకు సన్మానం

నవతెలంగాణ-కాజీపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్ పరిధిలోని బోడగుట్ట నందుగల అంగన్వాడి సెంటర్ టీచర్లను అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అఫ్జల్ పాషా ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం భాగంగా 47 డివిజన్లోని బోడగుట్టలో అంగన్వాడీ టీచర్స్ సత్యమ్మ అంగన్వాడి ఆయా నీలమ్మకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్ రగోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి, మహిళా నాయకులు పద్మ, సరస్వతి, పుల్లమ్మ, స్రవంతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది.. స్థానికులు, ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల మేరకు ఎల్కతుర్తికి చెందిన తంగళ్ళపల్లి కార్తీక్ (21) ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరివేసుకొని చనిపోయినట్లు ఆయన పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జర్నలిస్టు సుధాకర్‌రావు కుటుంబాన్ని ఆదుకుంటాం

సంతాప సభలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ

సీనియర్ జర్నలిస్టు, జర్నలిస్టు యూనియన్ నాయకులు మారబోయిన సుధాకర్ రావు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ అన్నారు. సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వడ్డేపల్లిలోని సుధాకర్‌రావు నివాసం వద్ద సుధాకర్ రావు సంతాప సభ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో పాల్గొన్న వినయ భాస్కర్ మాట్లాడు తూ జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా సుధాకర్ రావు పనిచేశారని, ఆయన మృతి జర్నలిస్టు లోకానికి తీరనిలోటన్నారు. ప్రభుత్వ పరంగా, తన వ్యక్తిగతంగా ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు దాసరి క్రిష్టారెడ్డి మాట్లాడుతూ తన ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం సుధాకర్ రావుపని చేశారన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు టుంబాలకు కూడా అండగా నిలిచారని, అంతగా సేవలు అందించిన నాయకులు ఉమ్మడి జిల్లాలోనే మరొకరు ఉండరని కొనియాడారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావు సతీమణికి చీఫ్‌విప్‌దాస్యం వినయభాస్కర్ రూ.25వేల ఆర్థికసహాయాన్ని అందించగా, పలువురు జర్నలిస్టుల ఆధ్వర్యంలో మరో రూ.43 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సంతాప సభలో తొలుత సుధాకర్‌రావుకు నివాళిగా జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనంపాటించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గాడ పెల్లిమధు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు వి. వెంకటరమణ, గుంటి విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షకార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, పిన్నా శివకుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, నల్లాల బుచ్చిరెడ్డి, నార్లగిరియాదగిరి, కొండం రవీందర్ రెడ్డి, ఎస్ ఎస్ రావు, నాయకులు కంకనాల సంతోష్, అలువాల సదాశివుడు, పి.రాజేందర్, ఎం.రాజేంద్ర ప్రసాద్, బోయిని బిక్షపతి, బెలిదే శ్రీనివాస్, ఆర్ వి. ప్రసాద్, శోభన్‌బాబు, పోగుల కుమార్, ఎండి ఉస్మాన్‌పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి : కాడబోయిన

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం దగ్గర సీపీఎం మండలకార్యదర్శి కాడబోయిన లింగ య్య పిలుపు జనచైతన్య యాత్ర బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేశారు. సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ సిపిఎం అఖిల భారత పిలుపులో భాగంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద భావజాలాన్ని ఎండగట్టడానికి 2023 మార్చి 17 నుండి 28 వరకు జన చైతన్య యాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మూడురూట్లలో బస్సు యాత్ర జరుగుతుందన్నారు.ఈసందర్భంగా మార్చి 17న ఉదయం హనుమకొండ లోని హయగ్రీవాచారి గ్రౌండ్‌లో బస్సుయాత్ర రాక సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం 2022 సంవత్సరం నాటికి ఇండ్లు లేని ప్రతి పేదవాడికి పక్క ఇండ్లు నిర్మిచి ఇస్తామని హామీ ఇచ్చింది కానీ అమలుకు నోచుకోలేదు. మండలంలో ఇండ్ల స్థలాలు ఇండ్లులేని నిరుపేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అన్యాక్రాంత మౌతున్న ప్రభుత్వ భూములను రక్షించి పెదాలను సమీకరించి ఇంటి స్థలాల పోరాటం నిర్వహిస్తున్నాం. వారికి తక్షణమే పట్టాలిచ్చి, పక్క గహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రతీఏటా రూ.2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని



ఇవ్వలేదు, దేశ సంపదను తన ఆప్తుడైన ఆదాయానికి కట్టపెడుతూ పేద ప్రజలపై భారాలు మోపుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతున్నారు. ఈ విధానాలను ప్రజలలో ఎండగట్టడానికి ఈ బస్సు యాత్రలు నిర్విహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మార్చి 17న ఉదయం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, పాలడుగు భాస్కర్, మల్లులక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని లింగయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో బండి పర్వతాలు, గుండెకారి మహేందర్, కొంకాల నారాయణరెడ్డి, నాగరాజు, సలీం, కుమారస్వామి, ఆనందం, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుండా ఓట్లు అడిగే హక్కు లేదు

ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు కుమార స్వామి - వరంగల్ కు చేరిన ఎంసీపీఐ (యు) పాదయాత్ర



నవతెలంగాణ-కాశిబుగ్గ

గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మళ్లీ ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు లేదని ఎంసిపిఐ (యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి అన్నారు. వరంగల్ జిల్లా సమగ్ర అభివద్ధికై గత ఎన్నికల హామీలు అమలుకై ఎంసీపీఐ (యు) ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల పాదయాత్ర సోమవారం వెంకట్రామ జంక్షన్ మీదుగా కాశిబుగ్గకు చేరుకుంది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి గడ్డం నాగార్జున అధ్యక్షతన జరిగిన సభలో ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ లు మాట్లాడుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆజంజాహిమిల్ స్థలంలో నిర్మిస్తామని పలుమార్లు ప్రకటనలు గుప్పిస్తూ నేటికీ తట్టెడు మట్టి కూడా తీయకపోవడం సిగ్గుచేటు అన్నారు. పేరుకు వరంగల్ జిల్లా అని ప్రకటించిన అన్ని జిల్లాకేంద్ర కార్యాలయాలు హన్మకొండలో ఉండడం శోచనీయమన్నారు. ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రణాళికలు లేకపోవడం సరికాదన్నారు వరంగల్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, గుడిసె వాసులందరికీ పట్టాలు ఇస్తామని ప్రకటించి ఏళ్ల గడుస్తున్న నెరవేకపోవడం దారుణం అన్నారు.

మెగా టెక్స్టైల్ పార్క్ కింద భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేయడం ఎందుకన్నారు. ప్రజా పోరాటాలను మరింత ఉజ్జితపరిచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సాధించేవరకు శక్తి వంచన లేకుండా తమ పార్టీ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధా, కనకం సంధ్య, జిల్లా నాయకులు కందికొండ కుమారస్వామి, ఎండి ఇస్మాయిల్, నర్సయ్య, ప్రభాకర్, అరుణ్, సురేష్, నాగరాజు, మణెమ్మ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ-ధర్మసాగర్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశత్వం పాలునకు చరమగీతం పాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని యాదవ కమ్యూనిటీ భవనంలో సోమవారం ధర్మసాగర్, వేలేరు ఉమ్మడి మండలలా ప్రజాసంఘా ల ఆధ్వర్యంలో వేల్పుల రవి అధ్యక్షతన సమీక్ష సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జీ.ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తూ ఒంటెద్దు పోకడబోతున్నారని విమర్శించారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి ఉపాధి కల్పించాలని, విద్య,వైద్యం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా కల్పించాలన్నారు. అర్హులైన పేదలందరికీ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుపేద దళిత కుటుంబాలకు మూడు ఎకరాల సాగు భూమి ఇస్తానన్న మాటతుంగలోకి తొక్కారన్నారు.ఇప్పటికైనా కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలు వర్తింపచే యాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఎస్సీ, ఎస్టీ లపై దాడులు హత్యలు, అత్యాచారాలు లెక్కకు మించి జరుగుతున్నాయని వెంటనే వాటిని అరికట్టాలని సూచించారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర పనితీరులకు నిరసనగా మార్చి 17న రోజున హనుమకొండలో జరిగే ప్రజా సంఘల భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ జయప్రదం చేయాలని హితువు పలికారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ మార్చి 24,25 తేదీల్లో ధర్మసాగర్, వేలేరు, మండల పరిధిలోని గ్రామాలలో ప్రచార జాత నిర్వహించాలని



పిలుపునిచ్చారు. ప్రజాచైతన్యంకోసం రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు, ప్రజలందరూ కలిసి ఈ భారీ బహిరంగ సభను, ప్రచార జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి బొల్లం సాంబరాజు, పాములపర్తి శ్రీనివాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిలక రాఘవులు, వేలేరు మండల అధ్యక్షులు బాణాల సుధాకర్, శంకర్, రమేష్, లింగయ్య, ప్రభాకర్, ప్రమీల, రాజేశ్వరి, నవరత్న, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వస్తున్న ధరకాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించివచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్‌వో వాసుచంద్రలు ఈ దరఖాస్తులను తీ సుకొని, వీటిపై స్పందించి వెంటనే తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణిలో మొత్తం 89 ధరఖాస్తులు వ చ్చాయని తెలియజేశారు. ఈప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కిరణ్ ప్రకాష్, సిపీవో సత్యనారాయణ రెడ్డి, డీపివో జగదీశ్వర్,డిఎం డబ్ల్యూవో మేన శ్రీను, జీఎం ఇండస్ట్రీస్ హరిప్రసాద్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి మాధవిలత, డిడబ్ల్యూవో సబితా, సర్వేలాండ్ రికార్డ్ ఏడి ప్రభాకర్, డీసిఎస్‌వో వసంత లక్ష్మి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక





నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మెరిట్ స్కాలర్షిప్ ఇల్లంద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు విజయ, ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ ఇన్చార్జి ఉమాదేవిలు తెలిపారు. సోమవారం ఆరు విలేకరులతో మాట్లాడుతూ ఇల్లంద ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దోర్నం వర్షిక, మల్లెపాక వైష్ణవి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, కేంద్ర ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో రాత పరీక్షలు నిర్వహించి మెరిట్ స్కాలర్ షిప్ అందిస్తుందన్నారన్నారు. ప్రతినెల రూ.1000ల చొప్పున నాలుగేళ్లపాటు రూ.48వేలు విద్యార్థులకు స్కాలర్‌షిప్ విద్యార్థి వ్యక్తిగత బ్యాంక్‌ఎకౌంట్లో జమవుతాయన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు తీసుకొని సమిష్టి కృషితో విద్యార్థులను పరీక్షల కోసం సన్నద్ధులను చేసారని హెచ్‌ఎం విజయ తెలిపారు. ప్రతి సంవత్సరం ఇల్లంద ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు మెరుగైన ప్రతిభతో ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక అతున్నారని ఎన్ఎంఎంఎస్ ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు బి ఉమాదేవి అన్నారు. స్కాలర్ షిప్ కు ఎంపికైన వర్షిక, వైష్ణవి లను పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఎర్రగట్టు జాతర హుండీ ఆదాయం రూ.12.57 లక్షలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అంబాల క్రాసురోడ్డులో ఐదు రోజుల పా టు నిర్వహించిన ఎర్రగట్టు వెం కన్న జాతర ఆదాయాన్ని ఆల య కార్యనిర్వాహణాధికారి పి.కిషన్‌రావు, చైర్మెన్ చింతల లక్ష్మణ్ యాదవ్ సోమవారం ప్రకటిం చారు. సోమవారం ఉదయం దేవస్థానం ఆవరణలో హుండీ లెక్కింపు కార్యక్ర మాన్ని నిర్వహించి వివరాలనువెల్లడించారు. ఎర్రగట్టు జాతర ఆదాయం రూ.12,57,338 రాగా గత సంవత్సరం రూ.11,64,219 వచ్చినట్లు ప్రకటించారు. గత సంవత్సరం జాతర కంటే ఈ సంవత్సరం జాతర ఆదాయం రూ.93,119 అధిక ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ రెవెన్యూ అధికారి అనిల్‌కుమార్, సంజీవ్,రామక్రిష్ణ, పవన్, శ్రీనివాస్, చంద్రయ్య ఆలయ పూజారులు వేదాంతం పార్థసారదాచార్యులు, ఆరుట్ల శ్రీధరాచార్యులు, ఆలయ ధర్మకర్తలు కాల్వ శ్రీనివాస్‌యాదవ్, మడ్డి శ్రీనివాస్, త్యాగరాజు, సృజనశ్రావణ్, భరత్, శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్

నవతెలంగాణ-ఆత్మకూర్

మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బరుపట్ల రాజు భార్య ఈశ్వరమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించి మాట్లాడారు. కార్యకర్తలకు అన్నివిధాల అండదండగా ఉంటానన్నారు.ఆయనతో పాటు పిఎసిఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి ,బరుపట్ల కిరీటి, నాగేల్లి ఆంధ్రయ ,నాగెల్లి కిరణ్, జన్నారం కరుణాకర్, చంద్రమోహన్, శ్రీశైలం, రాజు, అన్వేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లింగయ్యపై బీజేపీ నాయకుల ఫిర్యాదు

నవతెలంగాణ-హసన్‌పర్తి

బీఆర్ఎస్ నాయకురాలు కవితని ఈడీ ప్రశ్నిస్తే ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు, ఎంపీ బండి సంజయ్ మీద, బీజేపీ మహిళల మీద అనుచిత వాఖ్యలు చేసి మాట్లాడినందుకు నకిరేకల్ ఎమ్మెల్యే లింగయ్యపై హసన్‌పర్తి బీజేపీ నాయకులు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. బీజేపీ నాయకులతో పాటు మహిళా నాయకురాండ్రపై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్యే లింగ య్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వారిలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, కుమారస్వామి, మారపల్లి రామచంద్రారెడ్డి, మట్టెడసుమన్, వెలుగటి తిరుపతిరెడ్డి, కుంభా ర్యర్ సాయికిరణ్, శ్రీరామోజు వెనుచారి, అలేటి సత్య ప్రకాష్, దాసరి రాజు, తదితరులున్నారు.

దోబీఘాట్ స్థలాన్ని పరిశీలించిన కార్పొరేషన్ అధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో దోబీ ఘాట్ నిర్మాణం కోసం సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పోరేషన్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. దోభీ ఘాట్ నిర్మాణం కోసం సుమారు 400 గజాల స్థలం కోసం హసన్‌పర్తి చుట్టుపక్కల గల పలు ప్రభుత్వ స్థలాలతో పాటు చెరువు, కుంట శిఖం భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్ ఏఈ దొడ్డపాటి హరికుమార్ వెంట వర్క్ ఇన్‌స్పెక్టర్ తోట నాగరాజు, అశోక్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, కందుకూరి సాయిచందు తదితరులున్నారు.





డాక్టర్ ముసుగులో క్షుద్ర పూజలు, నకిలీ చికిత్సలు

నవతెలంగాణ-హనుమకొండ

మూఢనమ్మకాలను నమ్మవద్దని నమ్మి మోసపోవద్దని అటు పోలీసులు ఇటు జన విజ్ఞాన వేదిక నాయకులు కళాబృందాల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన ప్రజలు ఇంకా మోసపోతూనే ఉన్నారు. మంత్రాల నేపంతో చేతబడులను క్షుద్ర పూజలతో తగ్గిస్తామని అమాయక పేద ప్రజలను మానసికంగా వేధిస్తూ అటు చేతబడులు చేస్తూ ఇటు అలోపతి వైద్యం ద్వారా కూడా చికిత్స చేస్తామని నకిలీ డాక్టర్ల అవతారం ఎత్తినఇద్దరూ మోసగాళ్లను వరంగల్ టాస్క్‌ఫోర్స్, హన్మకొండ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం హనుమకొండ పోలీస్ స్టేషన్లో సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఏ.బారి టాస్క్‌ఫోర్స్ ఏసిపి ఎం.జితేందర్‌రెడ్డి, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ జీ లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారీ మాట్లాడుతూ హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నయీమ్ నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ఖదీర్ అహ్మద్ (53) అతని అన్న కుమారుడు సయ్యద్ షబ్బీర్ అహ్మద్ (47) ఇద్దరు కలిసి హన్మకొండ నయీమ్ నగర్ లో ఫరహీణ ఆస్పత్రి ప్రారంభించి క్షుద్ర పూజలు, అలోపతి వైద్యం పేరిట అమాయక ప్రజలను మోసం చేస్తూ ఈజీమనీకి అలవాటు పడ్డారు. టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఎం.జితేందర్ రెడ్డి టాస్క్ ఫోర్స్ ఏసీపీ, హన్మకొండ వైద్యశాఖ సిబ్బందితో ఫర హీన ఆసుపత్రిపై సోమవారం ఆకస్మిక దాడి చేసి చేతబడి చేసిన వారికి తగ్గిస్తామని ,సంతానం లేని వారికి సంతానం కలిగేలా చేస్తామని, ఆరోగ్య ఉద్యోగం ఇతర సమస్యలను పరిష్కరిస్తామని స్థానికులు, దూర ప్రాంతాలైన ములుగు కరీంనగర్ జమ్మికుంట ఆదిలాబాద్ ఇతర గ్రామాల నుంచి వచ్చే పేదవారిని మోసం చేస్తున్న ఇద్దరూ పట్టుబడ్డారు.

పోలీసు విచారణలో విస్తు పోయే నిజాలు

వీరు ఎక్కువగా పౌర్ణమి, అమావాస్యలలో క్షుద్ర పూజలు చేసి తన దగ్గరికి వచ్చిన వారికి రోగాలను కూడా నయంచేస్తామని పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తుంటారు. రోజుకు కనీసం 5వేల మంది పేదవారు వీరి వద్దకు వచ్చి పోతుంటారు కొందరుపలు దఫాలువస్తేనే రోగాలు తగ్గుతాయి అని చెప్తారు. సయ్యద్ ఖాదర్ అహ్మద్ ఇంటర్మీడియట్ వరకు చదివి గతంలో కరీంనగర్లోని ఒక డాక్టర్ వద్ద సహాయకునిగా కొంతకాలం పనిచేసి అక్కడ వైద్యం ఏవిధంగా చేయాలో నేర్చుకుని తన తండ్రి కరిమల ఖాద్రీ గతంలో క్షుద్ర పూజలు చేసి తాయెత్తులు కట్టేవారు ఆ అనుభవంతో అతను హన్మకొండ నయూంనగర్లోని కేయుసి క్రాస్ రోడ్ వద్ద గత 35 సంవత్సరాలుగా తన సొంత భవనంలో ఫరహీణ క్లినిక్ పేరిట ఎలాంటి ప్రభుత్వ అనుమతి మరియు ల్యాబ్ పత్రాలు లేకుండా ఒక ఆసుపత్రి ఏర్పాటు చేసుకున్నారు. తమ వద్దకు వచ్చే రోగులనుండి గిట్టని వారు చేతబడులు చేశారని దయ్యం పట్టిందని నరదృష్టి ఉందని క్షుద్ర పూజలు చేసే వారికి క్షుద్ర పూజలు అలోపతి వైద్యం చేసే వారికి అలోపతి చికిత్స చేసి ఒక్కొక్కటి దగ్గర నుండి లక్ష నుండి రూ.1.5లక్షలు వరకు వసూలు చేసేవారు. మీరు హనుమకొండలోనే కాకుండా హైదరాబాదులో కూడా బ్రాంచ్‌లు ఓపెన్ చేశారు మీరు రోగుల ఇంటికి కూడా వెళ్లి క్షుద్ర పూజలు చేసేవారు.

పరారీలో మరో ముగ్గురు

ఇద్దరు ప్రధాన నిందితులతో పాటు సహాయకులుగా యాకుబ్ బాబా అతని భార్య సమరిన్, ఇమాన్‌సయ్యద్‌ఖదీర్ అహ్మద్,కరిముల్లా ఖాద్రీ పరారిలోఉన్నారు.

స్వాధీనం చేసుకున్న పూజా సామాగ్రి నగదు

వీరి వద్దనుండి పూజా సామాగ్రి, క్షుద్ర పూజలు చేసే తాయత్తులు, అలోపతి మందులు ల్యాబ్ టెస్ట్ సామాగ్రి తవేరా వాహనం మూడు లక్షల నగదు.

పట్టుకున్న పోలీసు సిబ్బందికి ప్రశంసలు

వీరిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎం జితేందర్ రెడ్డి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ జిఎస్ఐలు నిస్సార్ పాష, లవన్ కుమార్ ఏ ఏ ఓ సల్మాన్ పాషా హెడ్ కానిస్టేబుల్ స్వర్ణలత మరియు కానిస్టేబుళ్లు బిక్షపతి రాజేష్ శ్రావణ్ కుమార్ నాగరాజు నవీన్ లను డిసిపి బారి అభినందించారు.

దుబాయ్ లో శిక్ష అనుభవిస్తున్న ప్రవాస భారతీయులను విడుదల చేయాలి

యూఏఈ రాయబారి అబ్దుల్ నసీర్ అల్శాలికు కేటీఆర్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రానికి చెందిన ఐదుగురు ప్రవాస భారతీయులను విడుదల చేయాలని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వానికి మంత్రి కే.తారక రామారావు సోమవారం విజ్ఞప్తి చేశారు. ప్రగతిభవన్‌లో తనతో సమావేశమైన యూఏఈ రాయబారి అబ్దుల్ నసీర్ అల్శాలికి ఈ మేరకు మంత్రి కేటీఆర్ పలు వివరాలను అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శివరాత్రి మల్లేష్, శివరాత్రి రవి, నాంపల్లి వెంకట్, దండుగుల లక్ష్మణ్, శివరాత్రి హనుమంతులు ప్రస్తుతం దుబాయ్‌లో ఒక కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్నారు. 2005లో నేపాల్ దేశానికి చెందిన దిల్ ప్రసాద్ రాయ్ మరణం విషయంలో వీరు ప్రస్తుతం శిక్ష అనుభవిస్తున్నారు. అయితే యూఏఈ చట్టాల ప్రకారం (షరియా చట్టం) మేరకు 15 లక్షల రూపాయల పరిహారాన్ని బాధితుని కుటుంబం స్వీకరించేందుకు అంగీకరించిందనీ, ఈ మేరకు గతంలోనే స్వయంగా తాను నేపాల్ వెళ్లి 2013లోనే బాధితుడి కుటుంబాన్ని కలిసినట్టు తెలిపారు. షరియా చట్టం ప్రకారం బాధితుల కుటుంబం క్షమాపణ పత్రం అందిస్తే వీరిని విడుదల చేసే అవకాశం ఉందనీ, ఈ మేరకు బాధితుని కుటుంబం 2013లోనే అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్లను దుబాయ్ ప్రభుత్వానికి ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఇప్పటికే అటు భారత దౌత్య కార్యాలయంతో పాటు యూఏఈ దౌత్య కార్యాలయానికి సైతం ఈ విషయంపై అనేకసార్లు తాను స్వయంగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే యూఏఈ కోర్టు వీరి క్షమాభిక్ష పిటీషన్ తిరస్కరించిందనీ, ఇక దుబాయ్ రాజు షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తుమ్ క్షమాబిక్ష పెడితేనే బాధితులకు విముక్తి లభిస్తుందని వివరించారు. ఈ సంఘటన తాలూకు వివరాలను అటు భారత, నేపాల్ దౌత్య కార్యాలయాల ద్వారా విచారించుకోవాలని కేటీఆర్ సూచించారు. క్షమాభిక్షకు అర్హమైన ఈ కేసులో, దుబాయ్ రాజు సానుకూలంగా స్పందించేలా ఆయన దృష్టికి తమ విజ్ఞప్తిని తీసుకుపోవాలని ఈ సందర్భంగా కేటీఆర్ యూఏఈ రాయబారిని కోరారు. ఈ అంశంలో ప్రత్యేకంగా చొరవ చూపించి, దుబాయిలోని అవీర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఐదుగురు భారతీయ ప్రవాసీలను వెంటనే భారతదేశానికి పంపించేలా ప్రయత్నించాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల సమన్వయం కోసం ప్రత్యేక నాయకుల బృందం : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి విస్తృతంగా చేపడుతున్న కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు తెలిపారు. పార్టీ శ్రేణులన్నింటినీ ఏకం చేసేలా విస్తృతంగా చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనాలు, డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు, నియోజకవర్గ ప్రతినిధుల సభ, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కార్యక్రమాలను రానున్న మూడు, నాలుగు నెలలపాటు విస్తతంగా చేపట్టనున్నామని ఆయన తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేకంగా టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రత్యేకంగా పార్టీ తరపున ఏర్పాటు చేసిన బృందం, జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యేలతో ఆయా కార్యక్రమాల అమలును సమన్వయం చేస్తుందని తెలిపారు. ఈ మేరకు పార్టీ నియమించిన నాయకులు, జిల్లాల మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో వెంటనే సమావేశమై పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళిక అమలుపైనా చర్చించాలనిసూచించారు.పార్టీ శ్రేణులు ఈ బృందంతో కలిసి సమన్వయం చేసుకోవాలని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

ఎందరికో వెలుగునిస్తున్న కేసీఆర్

- మహిళల కంటి పరీక్షలకు అపూర్వ స్పందన:

రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నవతెలంగాణ- గజ్వేల్

కేసీఆర్ సారు కంటి శిబిరం ఏర్పాటు చేసి ఎంతో మందికి మేలు చేస్తున్రు.. ప్రయివేటు దవా ఖానలకుపోతే లక్షల రూపాయలు కావాలి. మేం ఎలా పెడతాం. అందుకే కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించు కుంటున్నాం..' అంటూ కంటి వెలుగు శిబిరం తనిఖీకి వచ్చిన మంత్రి హరీశ్‌రావుకు మహిళలు తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పాత మున్సిపల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి తనిఖీ చేశారు. అక్కడ కూర్చున్న మహిళలతో ముచ్చటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం నెరవేరాలన్నారు. ప్రతి ఇంటిలో వెలుగు నింపేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారని తెలిపారు. ప్రజలు కంటి పరీక్షలు చేయించుకుంటే వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని, కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో మంచి కార్యక్రమాన్ని తలపెట్టినప్పుడు అందరూ చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ముజామిల్ ఖాన్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జాకీర్, స్థానిక కౌన్సిల్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుతు, జిల్లా వైద్యాధికారి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీతో ఫ్లిప్కార్ట్ అవగాహన ఒప్పందం

నవతెలంగాణ : ఫ్లిప్కార్ట్ ఇండియా ఇప్పుడు ఓ అవగాహన ఒప్పందాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీతో చేసుకుంది. ఫ్లిప్కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమంలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నారు. ఈ అవగాహన ఒప్పందాన్ని విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 వద్ద గౌరవనీయ వ్యవసాయ మరియు సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డిబీ మార్కెటింగ్ మరియు సహకార శాఖల ముఖ్య కార్యదర్శి శ్రీ చిరంజీవ్ చౌదరి, ఐఎఫ్ఎస్ మరియు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎల్ శ్రీధర్ రెడ్డి సమక్షంలో చేసుకున్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ఫ్లిప్కార్ట్ ఇండియా మరింతగా రైతులతో వర్చ్యువల్ మరియు ఈ వాస్తవ శిక్షణా కార్యక్రమాలు అందించడం ద్వారా అనుసంధానించబడటంతో పాటుగా నాణ్యత, ధర పట్ల అవగాహన, ఎఫ్‌పీఓ వ్యవస్థలో భాగం అయ్యేందుకు అవసరమైన లైసెన్సింగ్ గురించి సైతం తెలుపుతుంది. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమైన, స్థానిక రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వ్యవసాయ రంగాన్ని మెరుగుపరచడానికి అనుగుణంగా ఉంటుంది.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వాలని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించి రోడ్డుపైనే భోజనాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

కన్నతండ్రి సజీవ దహనం

- ఆస్తికోసం కూతుర్ల ఘాతుకం?
- అర్ధరాత్రి వేళ.. పోస్టుమార్టం
- ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల నిరసన





(ఫైల్)

నవతెలంగాణ-రాజంపేట్

ఆస్తికోసం కూతుర్లు దారుణానికి ఒడిగట్టారు. కన్నతండ్రి అని చూడకుండా ఏకంగా సజీవ దహనం చేశారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కొప్పుల ఆంజనేయులుకు (70) ముగ్గురు కూతుర్లు. కొడుకు కొన్ని రోజుల కిందట తన వ్యవసాయ పొలంలో ఆత్మహత్య చేసుకున్నాడు. మొదటి భార్య కూతుళ్లు సరిగ్గా చూసుకోకపోవడంతో రెండో పెళ్లి చేసుకున్న ఆంజనేయులు.. కొన్ని రోజులుగా రెండో భార్యతోనే ఉంటున్నాడు. కాగా, కొద్దిరోజులుగా మొదటి భార్య కూతుర్లు తమకు ఆస్తి ఇవ్వాలని ప్రతిరోజూ గొడవ చేస్తున్నారు. ఆదివారం చిన్న కూతురు బిడ్డ వివాహ విందు కార్యక్రమం జరగగా ఆదివారం మధ్యాహ్నం సమయంలోనే తండ్రిని చంపి ఇంటికి తాళం వేసి పథకం ప్రకారం వివాహం విందుకు వెళ్లినట్టు గ్రామస్తులు పేర్కొంటున్నారు. వివాహ విందు నుంచి వచ్చిన అనంతరం పెట్రోల్ పోసి ఇంటికి నిప్పు పెట్టినట్టుగా గ్రామస్తులు గుర్తించడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు జేసీబీ సహాయంతో ఇంటిని కూల్చేశారు. మాంసం ముద్దతో ఉన్న ఆంజనేయులు మృతదేహాన్ని బయటకు తీశారు. తల, మొండెం వేరువేరుగా ఉండటంతో హత్య చేసినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కాగా అర్ధరాత్రి సమయంలో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించడంపై గ్రామస్తులు, బంధువులు ఆందోళన చేపట్టారు. ఎస్ఐని విధుల నుంచి వెంటనే తొలగించాలని మృతుని ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. సంఘటనపై ఎస్ఐని సస్పెండ్ చేస్తామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు, కులస్తులు ఆందోళన విరమించారు. కాగా మృతుని అన్న కొడుకు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

రక్తమోడిన రోడ్లు

- వేగంగా వచ్చి ఫుల్లర్ లారీని ఢీకొన్న కారు
- నలుగురు అక్కడికక్కడే మృతి



నవతెలంగాణ-డిచ్‌పల్లి

జాతీయ రహదారి రక్తసిక్తమైంది. ముందు వెళుతున్న ట్రాలా లారీని వెనుకవైపు నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొనగా.. కారులో ఉన్న నలుగురూ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి శివారులో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. డిచ్‌పల్లి సీఐ మోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని కొండల్ వాడికి చెందిన నిరడి గణేష్ (28), ఆయన సోదరుడు నిరడి ఆదిత్య (25) అదే గ్రామానికి చెందిన మరో స్నేహితుడు ప్రకాష్ (28) కొంతకాలంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నివాసముంటున్నారు. నిరడి గణేష్ జిల్లా కేంద్రంలో మొబైల్ షాప్ నిర్వహిస్తున్నారు. దుకాణానికి కావాల్సిన సామగ్రి కోసం జిల్లా కేంద్రంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన సాయిరాం (27)తో కలిసి నలుగురు యువకులు ఆదివారం కారులో హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో చంద్రయాన్‌పల్లి 44వ జాతీయ రహదారిపై కారు ముందు వెళ్తున్న భారీ మల్టీ ఎక్సెల్ ఫుల్లర్ లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. వేగం తీవ్రతకు కారులో ఉన్న నలుగురూ ఘటనా స్థలంలోనే మృతిచెందారు. ఘటనా స్థలాన్ని నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ మోహన్, డిచ్‌పల్లి ఎస్ఐ కచకాల గణేష్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కారులో ఇరుక్కున్న మృత దేహాలను టోల్ ప్లాజా సిబ్బంది సాయంతో వెలికి తీసి పోస్టుమార్టంకు తరలించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా భారీ లారీని రహదారిపై నడిపి నలుగురు మృతికి కారణమైన లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడు గణేష్ తండ్రి నిరడి హన్మాండ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

శరవేగంగా అంబేద్కర్ విగ్రహం పనులు

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



నవతెలంగాణ - హైదరాబాద్:

హుస్సేన్ సాగర్ తీరాన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ నిర్మాణ పనులను నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. సోమవారం ఆయన ఆ విగ్రహాన్ని సందర్శించారు. అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14న విగ్రహాన్ని ఆవిష్కరించాలని సీఎం కేసిఆర్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాల మేరకు మంత్రి పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమంతా కలియతిరిగిన అనంతరం అక్కడే అధికారులు, వర్క్ ఏజెన్సీతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే సీఎం కేసిఆర్ గారికి ప్రత్యేకమైన ప్రేమ అని అన్నారు. వారు రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తరుచూ ఆయన్ను కీర్తిస్తుంటారుని చెప్పారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు భవిష్యత్ తరాలు నిత్యం స్మరించుకునేలా, ఒక దిక్సూచిలా ఉండేలా హుస్సేన్‌సాగర్ తీరాన అత్యంత ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల విగ్రహం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఏప్రిల్ 14న అట్టహాసంగా విగ్రహం ఆవిష్కరించాలని ఇప్పటికే నిర్ణయించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి దేశంలోని పలువురు ప్రముఖులు రానున్నారని వివరించారు. ఏప్రిల్ ఐదు లోపు అన్ని రకాల పనులు పూర్తి కావాలని మంత్రి అధికారులకు, వర్క్స్ ఏజెన్సీకి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఆర్ అండ్ బీ ఈఎన్సీ ఐ గణపతిరెడ్డి, ఎస్.ఈలు హఫీజుద్దిన్, లింగారెడ్డి, ఈ.ఈ రవీంద్ర మోహన్, పలువురు అధికారులు, కేపీసీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు అనిల్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్

- దక్షిణాదికి గర్వకారణం: సౌత్ సేన

నవతెలంగాణ - హైదరాబాద్

ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు రావడంపై సౌత్‌సేన సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. "దక్షిణ భారతీయులందరూ గర్వపడేలా ఆస్కార్ వేదికపై పురస్కారాన్ని స్వీకరించిన 'ఆర్ఆర్ఆర్' చిత్ర సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి, రచయిత చంద్రబోస్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసింది. ఆస్కార్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌గా నిలిచిన 'ఆర్ఆర్ఆర్' చిత్రంలో 'నాటు నాటు' గీతం దక్షిణ భారతీయ సినిమాను మరో స్థాయికి చేర్చింది. ఇంతటి ఘనత పొందేలా 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని రూపొందించిన దర్శకులు ఎస్ఎస్ రాజమౌళికి ప్రత్యేక అభినందనలు చెప్పింది. ఆ చిత్రంలో కథానాయక పాత్రల్లో ఒదిగిపోయిన ఎన్టీఆర్, రాంచరణ్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, నృత్య దర్శకులు ప్రేమ్ రక్షిత్, చిత్ర నిర్మాత డీవీవీ దానయ్యలకు అభినందనలు' అని సౌత్‌సేన ప్రతినిధులు రవి, శ్రీనివాస్, శ్రీకాంత్, రమేష్ బాబు, విలియం కేర్, జగదీష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బండి మాటలు సిగ్గుచేటు : టాక్ ఉపాధ్యక్షురాలు శుష్మణరెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

సీఎం కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను యూకే తెలంగాణ అసోసియేషన్(టాక్) ఉపాధ్యక్షురాలు శుష్మణరెడ్డి ఖండించారు. ఒక పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడివి, ఎంపీవి మహిళల పట్ల వ్యవహరించాలో, ఎలా మాట్లాడాలో తెలియకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.రాజకీయాల్లో విమర్శలు హుందాగా ఉండాలని అభిప్రాయపడ్డారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం సమాజం సహించదని హితవు పలికారు. భాష రాకపోతే నేర్చుకోవాలనీ, ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సూచించారు. అలాగే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అంబానీ, అదానీలకు దేశ సంపద తాకట్టు : ఏఐటీయూసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికులు సృష్టించిన సంపదను బడా పెట్టుబడిదారులైన అదానీ, అంబానీలకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ విమర్శించారు. లేబర్ కోడ్‌లు తెచ్చి పరిశ్రమల అధిపతులకు మేలు చేస్తున్న మోడీ ప్రభుత్వంపై శ్రామికవర్గం తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఆ యూనియన్ నేతల శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తిరోగమన విధానాలు తిప్పికొట్టేందుకు ఇతర సంఘాలను కలుపుకొని రాష్ట్ర స్థాయి సదస్సులో నిర్వహిస్తామని తెలిపారు. మే నుంచి ఆగస్టు 8 వరకు క్విట్ ఇండియా దినోత్సవంలో భాగంగా పోరుయాత్రలు, మోటర్ సైకిల్ యాత్రలు, సభలు, సమావేశాలు నిర్వహించి సంఘటిత, అసంఘటిత శ్రామికవర్గాల్లో చైతన్యం కల్పిస్తామని వెల్లడించారు. ఆగస్టు 9న హైదరాబాద్ భారీ నిరసన సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఏఐటీయూటీసీ సీనియర్ నాయకులు రత్నాకర్ రావు మాట్లాడుతూ కార్మికవర్గం రెట్టింపు ఉత్సాహంతో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి యం.నర్సింహ్మా మాట్లాడుతూ కార్మికవర్గంలో సైద్ధాంతిక ఆలోచన ఉన్నప్పటికీ కార్మిక వర్గ దృక్పథాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, పి.ప్రేంపావని వ్యవహరించారు.

జెండర్ వివక్షతలను ఛేదిస్తున్న లిషియస్

నవతెలంగాణ - హైదరాబాద్ : పనిచేసే చోటుతో మొదలై వైవిధ్యత, చేకూర్పు బలోపేతం చేసుకోవాలనే బ్రాండ్ నిబద్ధతను ముందుకు తీసుకు వెళుతూ, లిషియస్ మహిళల లింగ వివక్షతల్ని, ఒక పాత్రలో ఒకే పని అనే పద్ధతుల్ని ఛేదించుకుంటూ ముందుకు వెళుతోంది. ప్రముఖంగా లింగ అసమానత ముద్ర వేయబడిన ఒక పరిశ్రమలో, ఈ బ్రాండు, మహిళలు సాంప్రదాయేతర విధుల్లో ఎదగడానికి సహాయ పడుతోంది. మాంసం ఉత్పత్తి, సమీకరణ, నాణ్యత, మాంసపు సాంకేతిక నిపుణులు, డెలివరీ రైడర్లుగా కార్యనిరత విధులు ఇంకా మరెన్నో వివిధ విధుల్లో 230 మందికి పైగా మహిళా బృంద సభ్యులు నిమగ్నమవుతున్నారని లీసియస్ ప్రకటించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున లింగ అసమానత్వ అంతరాన్ని పూడ్చడానికి శాయశక్తులా పని చేయడం కొనసాగిస్తోంది.

ఓడీఎఫ్ ప్లస్‌లో మనమే నెంబర్‌వన్

- రాష్ట్ర కీర్తి కిరీటంలో మరో కలికితురాయి : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓడీఎఫ్ ప్లస్‌లో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందనీ, రాష్ట్ర కీర్తి కిరీటంలో మరో కలికితురాయి అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 4 తాజా సర్వేల్లో మరోసారి తెలంగాణ ప్రతిభ కనబర్చిందని పేర్కొన్నారు. ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలు, ఇండ్ల విభాగాల్లో 100 శాతం స్వచ్ఛత, స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ సర్వే లోనూ 100 శాతం స్వచ్ఛత సాధించామని తెలిపారు.దేశంలో అత్యధిక టాయిలెట్స్ ఉన్న ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్‌తో పని లేకుండానే డబుల్ ప్రతిభ కనబర్చటం గొప్ప పరిణామం అని పేర్కొన్నారు. కేంద్రానికి, సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్, హరీశ్ రావుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డులు ఇవ్వటమే కాదు, నిధులు కూడా ఇవ్వాలంటూ యథావిధిగా ఆయన కేంద్రానికి చురకలు వేశారు. పంచాయతీరాజ్ అధికారులు, ఉద్యోగులను అభినందించారు. డబుల్ ఇంజిన్‌కు, డబుల్ పని చేస్తున్న సర్కార్లకు ఇదీ తేడా అంటూ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

కుక్కల దాడిలో బాలుడు మృతి





(ఫైల్)

నవతెలంగాణ-రఘునాథపాలెం/మధిర


ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పుటాని తండా గ్రామపంచాయతీలో కుక్కల దాడిలో బాలుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బానోతు రవీందర్ - సంధ్య దంపతుల చిన్న కుమారుడు భరత్(5) గ్రామంలో ఆదివారం సాయంత్రం పిల్లలతో ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఆ బాలుడిపై దాడి చేశాయి. గమనించిన స్థానికుల సమాచారంతో తల్లిదండ్రులు.. హుటాహుటిన, ఖమ్మంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌కి తరలించాలని సూచించారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆర్టీసీ బస్సులో వెళుతుండగా సూర్యాపేట సమీపంలో బస్సులోనే ఆ బాలుడు మరణించాడు. అక్కడ నుంచి ఆ బాలుడిని స్వగ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో విషాదఛాయలు కలుముకున్నాయి. వీధి కుక్కలను చూసి గ్రామస్తులు ముఖ్యంగా పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న కుక్కలను నియంత్రించాలని కోరుతున్నారు.

చిన్నారిపై వీధి కుక్కల దాడి

మధిర మున్సిపాలిటీలోని జిలుగుమాడులో సోమవారం ఉదయం ఇంటి ముందు ఆడుకుంటున్న ఐదేండ్ల చిన్నారి దోర్నాల వివేక్‌పై వీధి కుక్కలు వెంటపడి దాడి చేసి చేతిని గాయపరిచాయి. గమనించిన బాలుని తండ్రి దోర్నాల రాము.. కుక్కలను తరిమి కొట్టి తన కుమారుడిని రక్షించుకున్నాడు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి మాట్లాడుతూ.. గ్రామంలో అనేక సంఖ్యలో వీధికుక్కలు తిరుగుతున్నాయని, బయటికి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నామని, వెంటబడి తరిమి కరుస్తున్నాయని తెలిపారు.

మార్గదర్శిపై కేసుల్లో కఠిన చర్యలు తీసుకోం

రామోజీరావు, శైలజలకు హైకోర్టులో ఊరట



నవతెలంగాణ - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థపై అక్కడి సీఐడీ నమోదు చేసిన కేసుల వ్యవహారం తెలంగాణ హైకోర్టుకు చేరింది. ఏపీలో కేసుల నేపథ్యంలో ఇక్కడి హైకోర్టులో కేసు వేసేందుకు ఉన్న పరిధిపై ఉన్న చట్టబద్ధతను తేల్చుతామని ప్రకటించింది. విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఏపీ ప్రభుత్వం పిటిషనర్లపై చర్యలు తీసుకోబోమంటూ హామీ ఇవ్వాలనీ, లేనిపక్షంలో తామే మధ్యంతర ఉత్తర్వులిస్తామనీ ప్రకటించింది. ఈనెల 20వ తేదీ వరకు మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, రామోజీరావు, శైలజలపై చర్యలు తీసుకోబోమని ఏపీ ప్రభుత్వ ప్లీడర్ గోవింద్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీనిని న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి నమోదు చేసుకుని విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదా వేశారు. ఏపీలో ఈనెల 10 తేదీన నమోదైన కేసుల దర్యాప్తులో భాగంగా అరెస్టు సహా బలవంతపు చర్యలు చేపట్టకుండా, హైదరాబాద్‌లోని తమ ప్రధాన కార్యాలయంలో తనిఖీలు చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ రామోజీరావు, శైలజ వేసిన లంచ్‌మోషన్ పిటిషన్లను ఆయన సోమవారం విచారణ జరిపారు.నేరం జరిగినట్టుగా ప్రాథమికంగా ఆధారాలున్నాయని గోవింద్‌రెడ్డి చెప్పారు. తెలంగాణలో సోదాలు చేసే అధికారం ఏపీ పోలీసులకు లేదని పిటిషనర్ల సీనియర్ లాయర్ దుర్గాప్రసాద్ చెప్పారు. ఖాతాదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదనీ, అయినా తనిఖీలు చేయటం చట్ట వ్యతిరేమన్నారు. ఎఫ్ఐఆర్‌లో ఏ1గా రామోజీరావు, ఏ2గా శైలజ పేర్లున్నాయన్నారు. విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదా వేశారు.

అవినాష్ రెడ్డిని అరెస్టు చేయొద్దు

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని తిరిగి ఆదేశాలిచ్చే వరకు అరెస్ట్ చేయరాదని సీబీఐకి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ సోమవారం ఆదేశించారు. సీబీఐ విచారణకు హాజరుకావాలన్న ఉత్తర్వులపై స్టే ఇవ్వాలనీ, విచారణకు హాజరైతే ఆడియో, వీడియో రికార్డింగ్ చేసేలా సీబీఐకి ఉత్తర్వులివ్వాలని కోరుతూ అవినాష్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్ వెనుక సీబీఐ ప్రమేయముందని ఎంపీ లాయర్ వాదించారు. వివేకా హత్య వెనుక ఆయన అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, హతుడి రెండో భార్య షమీమ్ పాత్రపై సీబీఐ విచారణ చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తు వివరాలను సీల్డ్ కవర్‌లో సీబీఐ హైకోర్టుకు ఇచ్చింది. హత్య ఘటనాస్థలంలో లభ్యమైన లేఖ, ఎఫ్ఎస్ఎల్ నివేదికలను కూడా అందజేసింది.